మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 168 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad



## గ్రూప్ - 1 మెయిన్స్ పరీక్షల సమయాల్లో మార్పులు



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల సమయంలో మార్పులు చేసినట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. తాజాగా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మార్చినట్లు వెల్లడించింది. ఇది వరకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు పరీక్ష నిర్వహిస్తామని తెలిపామని, ఆ సమయాన్ని మార్చుతూ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేసింది. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 27 వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొంది.



## ఫోర్త్‌సిటీపై రేవంత్ విజన్ అద్భుతం

- సీఎంపై ఫాక్స్‌కాన్ చైర్మన్ ప్రశంసలు జల్లు
- త్వరలోనే హైదరాబాద్‌ను సందర్శిస్తా
- ఇండస్ట్రీ, సర్వీస్ రంగాల్లో విస్తరించే సత్తా గల నగరం
- ముఖ్యమంత్రితో యంగ్ లియూ భేటి
- హైదరాబాద్‌లో పెట్టుబడులకు సానుకూలత

**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):**
ఇండస్ట్రీ, సర్వీస్ సెక్టార్లతో పాటు అన్ని రంగాల్లో విస్తరించే సత్తా హైదరాబాద్ నగరానికి ఉందని అంతర్జాతీయ దిగ్గజ పారిశ్రామిక సంస్థ ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. త్వరలోనే తన బృందంతో కలిసి హైదరాబాద్ నగరాన్ని సందర్శిస్తానని ఆయన తెలిపారు. ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ నేతృత్వంలోని ఫాక్స్ కాన్ ప్రతినిధి బృందం ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన అధికారిక నివాసంలో శుక్రవారం ఉదయం సమావేశమైంది. హైదరాబాద్ నగరానికి ఉన్న చరిత్ర.. పారిశ్రామిక సంస్థల విస్తరణకు ఉన్న అనుకూలత, అద్భుతమైన వాతావరణ పరిస్థితులను మిగతా 2లో..

## బీజేపీలో భారాస విలీనం ఖాయం

- ఆ వెంటనే కేసీఆర్‌కు గవర్నర్ పదవి
- కేటీఆర్‌కు కేంద్రమంత్రి పదవి
- రాష్ట్రంలో హరీశ్ ప్రతిపక్ష నేత అవుతారు
- సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):**
బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా.. అది ఎప్పటికీ జరిగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు

## నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా అమీర్ అలీఖాన్, ప్రొ.కోదండరామ్ ప్రమాణం





- ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ ప్రమాణం
- ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- ఉర్దూ జర్నలిజానికి అపూర్వ గౌరవం

**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఆచార్య కోదండరాం, జర్నలిస్టు అమిర్ అలీఖాన్ ప్రమాణం చేశారు. మండలి సభ్యుల నియామకంపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధిస్తూ తీర్పును వెలువరించడంతో ఎట్టకేలకు సందిగ్ధం వీడింది. ఈ మేరకు టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం, సియాసత్ పత్రిక రెసిడెంట్ ఎడిటర్ జావెద్ అలీఖాన్ కుమారుడు జర్నలిస్ట్ అమిర్ అలీఖాన్ ఎమ్మెల్సీలుగా బాధ్యతలు స్వీకరించారు. మండలి ఛైర్మన్ ఛాంబర్‌లో గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, విప్ బీర్ల ఐలయ్య యాదవ్, ఎమ్మెల్సీ మహేశ్ కూమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. తాను ఎమ్మెల్సీ కావడంతో ఉద్యమకారులు సంతోషంగా ఉన్నారని ఆచార్య కోదండరాం అన్నారు. ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దీన్ని అదనపు బాధ్యతగా మాత్రమే భావిస్తున్నట్లు మిగతా 2లో..

## పొలిట్రిక్స్

అసెంబ్లీలో కూసుంటే
ఆ 'మజా'నే వేరప్ప,
కొరాలు, మిరియాలు
నూరుకునుడు దేనికప్ప?

అవకాశం అందరికీ
దక్కదండి బాబులు,
జారవిడిచి సమావేశం
ఎందుకో బై'కాటు'లు

- న్యాలకంటి నారాయణ
9346200066

## అక్కచెల్లెళ్లను కించపరిచే ఉద్దేశం లేదు..

- మహిళలపై వ్యాఖ్యలు వెనక్కి - విచారం వ్యక్తం చేసిన కేటీఆర్



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
కేటీఆర్ మహిళలపై తాను చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తాను ఉద్దేశ పూర్వకంగా మహిళలపై అలాంటి కామెంట్స్ చేయలేదని.. తనకు, తమ పార్టీకి మహిళలంటే ఎంతో గౌరవముందని అన్నారు. అనవసరంగా దీనిని ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని అన్నారు. కించపరిచే ఉద్దేశం లేదుఒక వేళ తాను చేసిన వ్యాఖ్యలకు ఎవరికైనా మనస్తాపం కలిగివుంటే క్షమించమని కోరుకుంటున్నానని అన్నారు. తనకు అక్కచెల్లెళ్లను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదని అన్నారు. కావాలనే కాంగ్రెస్ మంత్రులు దీనిని పెద్దగా చేసి రాజకీయం నడుపుతున్నారని అన్నారు. ఇలాంటి చీఫ్ ట్రిక్స్ వలన నష్టపోయేది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో మహిళల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను తీసుకొచ్చామని అన్నారు. పెద్ద మనసుతో తెలంగాణ మహిళలు అర్థం చేసుకుంటారని..ఆ నమ్మకం తనకు ఉందని కేటీఆర్ అంటున్నారు. కాగా కేటీఆర్ మహిళలపై చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం రేపుతున్నాయి. చివరకు ఆయన దిష్టిబొమ్మలను తగులబెట్టే దాకా వెళ్లింది. మహిళా సంఘాలు కూడా తీవ్రంగా మండిపడుతున్నాయి. ఆర్టీసీ బస్సులలో తెలంగాణ మహిళలు కుట్లు, అల్లికలు, నిత్యావసరాలు అమ్ముకుంటే తప్పేమిటని కాంగ్రెస్ మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ అవన్నీ అమ్ముకుంటే ఫర్వాలేదు..వాళ్లు ఎలాంటి బ్రేక్ డ్యాన్సులు చేసినా ఫర్వాలేదు..కానీ బస్సుల్లో టిక్కెట్ కొనుక్కుని సీట్లు దొరకక అల్లాడుతున్న జనాలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను కేవలం బస్సుల సంఖ్యను పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ వ్యాఖ్యలు చేశానని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ మహిళా కమిషన్ కేటీఆర్ వ్యాఖ్యలను సుమోటోగా తీసుకుంది. తక్షణమే విచారణ జరిపించాలని మహిళా కమిషన్ ను ఆదేశించింది. దీనిపై మంత్రి సీతక్క సైతం కేటీఆర్ పై ఘాటుగానే స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతోందని ..అది చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక పోలున్నారని కేటీఆర్ పై రివర్స్ కౌంటర్ ఇచ్చారు.


## హైదరాబాద్‌లో కుంభవృష్టి

- తెలంగాణలో దంచి కొడుతున్న వానలు - గనంలో హై అలర్ట్ ప్రకటన
- అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని హెచ్చరిక
- రాష్ట్రంలో ఐదు రోజులు భారీ వర్షాలు.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ!



**హైదరాబాద్, (ప్రజా మంటలు):**
హైదరాబాద్ మహానగరంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. గచ్చిబౌలి, శేరిలింగంపల్లి, లింగంపల్లి, చందానగర్, మియాపూర్, అల్విన్ కాలనీ, చందానగర్, పటాన్ చెరు, అమీన్‌పూర్, ఇస్నాపూర్, బీరంగూడ, బీహెచ్‌ఈఎల్, హైటెక్ సిటీ, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం వర్షాలు దంచికొట్టాయి. ఇవాళ (ఆగస్టు16) కూడా నగరంలోని చాలా ప్రాంతాల్లో సాయంత్రం నుంచి కుండపోత వర్షం పడుతోంది. కూకట్‌పల్లి, మూసాపేట్, మిగతా 3లో..

## ప్రజా నాడి




## ఆకర్షణ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఆకర్షణ ను అభినందించిన రాష్ట్రపతి
- ఇండిపెండెన్స్ డే ఎట్ హోమ్ రిసెప్షన్ లో పాల్గొన్న ఆకర్షణ




**సికింద్రాబాద్, ఆగస్ట్ 16 ( ప్రజామంటలు )**
తన పేరెంట్స్ ఇచ్చిన పాకెట్ మనీతో బుక్స్ కొని అనాధ ఆశ్రయాలు, స్కూళ్ళల్లో లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్న హైదరాబాద్?కు చెందిన 12 ఏండ్ల ఆకర్షణను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. రాష్ట్రపతి భవన్ నుంచి అందిన ఆహ్వానం మేరకు ఈనెల 15న న్యూఢిల్లీలో జరిగిన ఇండిపెండెన్స్ డే వేడుకల్లో ఆకర్షణ తన పేరెంట్స్ తో కలసి వెళ్ళి, అటెండ్ అయింది. రాష్ట్రపతి భవన్ లో జరిగిన ఎట్ హోమ్‌రిసెప్షన్ లో దేశంలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన విశిష్ట అతిధులతో కలసి ఆకర్షణ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలసి, ఆశీర్వదం తీసుకున్నారు. చిన్న వయస్సులోనే పరులకు సేవా చేయాలనే భావన రావడం అభినందనీయమని, సొంతంగా లైబ్రరీలను ఏర్పాటు చేసి, ఇతరులకు విద్యా జ్ఞానం కల్పిస్తున్న ఆకర్షణను స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. హెచ్‌పీసీ లో 8 వ క్లాస్ చదువుతున్న ఆకర్షణ ఇప్పటివరకు 15 లైబ్రరీలను ఏర్పాటు చేసిందని, 25వ లైబ్రరీ ప్రారంభోత్సవానికి వస్తానని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తమకు చెప్పారని ఆకర్షణ తండ్రి సతీష్ తెలిపారు. హైదరాబాద్ మెట్రోస్టేషన్ లల్లో కూడ ఆకర్షణ త్వరలో లైబ్రరీలను ఏర్పాటు చేయబోతుందన్నారు. రాష్ట్రపతి మేడమ్ ఇచ్చిన ప్రోత్సాహంతో ముమ్ముందు తాము మరిన్ని సేవా కార్యక్రమాలను చేయడానికి ఉత్సాహం వచ్చిందని ఆకర్షణ, ఆమె తండ్రి సతీష్ తెలిపారు.



### జమ్మూకాశ్మీర్‌లో మోగనున్న
## ఎన్నికల నగారా

- జమ్ము-కశ్మీర్, హర్యానా రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు
- సెప్టెంబర్18 తొలిదశ, 25న రెండో దశ, అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు
- అక్టోబర్ 4న ఫలితాలు - మొత్తం 90 నియోజకవర్గాలకు ఎన్నికలు
- ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ



న్యూఢిల్లీ(జనంసాక్షి): జమ్ము-కశ్మీర్‌తో పాటు హర్యానా రాష్ట్రాలకు ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత తొలిసారి కశ్మీర్‌లో ఎన్నికలు జరుగుతున్నాయి. పలు దశల్లో సమీక్షల అనంతరం కశ్మీర్‌లో ఎన్నికలకు ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు కూడా మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# ఫోర్త్‌సిటీపై రేవంత్ విజన్ అద్భుతం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ బృందానికి వివరించారు. 430 ఏళ్ల కింద పునాది రాయి పడిన హైదరాబాద్ కాలక్రమంలో మూడు నగరాలుగా అభివృద్ధి చెందిన తీరును ముఖ్యమంత్రి తెలియజేశారు. ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక అభివృద్ధిలో వైరుధ్యాలు లేకపోవడం తోనే హైదరాబాద్ వేగంగా పురోగతి చెందుతోందన్నారు.. ఆ అభివృద్ధిని మరింతగా పరుగులు పెట్టించేందుకే తాము ప్రస్తుత ప్రపంచ అవసరాలకు తగినట్లు ఫ్యూచర్ సిటీ పేరుతో నాలుగో నగరానికి (ఫోర్త్ సిటీ) రూపకల్పన చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఫోర్త్ సిటీలో విద్యా, వైద్యం, క్రీడా, ఎలక్ట్రానిక్స్-ఎలక్ట్రికల్, స్కిల్ డెవలప్ మెంట్ ఇలా బహుముఖంగా అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ప్రస్తుత ప్రపంచానికి అవసరమైన స్కిల్స్‌ను యువతకు అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని ప్రారంభిస్తున్నామన్నారు.

నవ తరం పరిశ్రమల అవసరాలు, వాటికి అవసరమైన నైపుణ్యా లు, భవిష్యత్తులో ఆయా పరిశ్రమల అవసరాలు తీర్చే మానవ వనరులను అందించేందుకు అవసరమైన సిలబస్ రూప కల్పనలో ప్రముఖ పారిశ్రామికవేత్తలను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే స్కిల్ యూనివర్సిటీకి ఆనంద్ మహేంద్రను ఛైర్మన్‌గా, మరో పారి శ్రామిక వేత్త శ్రీనివాస రాజును వైస్ ఛైర్మన్‌గా నియమించా మని తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగు రోడ్డు (ఓఆర్ఆర్), రీజినల్ రింగురోడ్డు (ఆర్ఆర్ఆర్) తో పాటు హైదరాబాద్‌కు ఉన్న అన్ని అనుకూలతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి వివరించారు. ఫోర్త్ సిటీలో ఫాక్స్ కాన్ సంస్థ పరిశ్రమలు పెట్టేందుకు అవసరమైన అన్ని అనుమతులు ఇవ్వడంతో పాటు అవసరమైన మద్దతు అందజేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూకి హామీ ఇచ్చారు. ఫోర్త్ సిటీలో పెట్టు బడులు పెట్టాలని ఆహ్వానించారు.

పారిశ్రామిక అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ బృందం అమెరికా, దక్షిణ కొరియాలో పర్యటించి దిగ్గజ పారిశ్రామిక సంస్థలతో జరిపిన చర్చలు, చేసుకున్న ఒప్పందాలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఛైర్మన్ యాంగ్ లియూకి వివరించారు. ఫోర్త్ సిటీ రూపకల్పనలో ముఖ్యమంత్రి దార్శనికత, పారిశ్రామిక అనుకూల విధానాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఫాక్స్ కాన్ ఛైర్మన్ యాంగ్ లియూ అన్నారు. ఫోర్త్ సిటీతో పాటు పారిశ్రామిక అనుకూల విధానాల్లో మీ విజన్ అద్భుతంగా ఉందంటూ యాంగ్ లియూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినం దించారు. తాను సాధ్యమైనంత త్వరలోనే హైదరాబాద్ ను సందర్శిస్తానని తెలిపారు. అంతకుముందే తమ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్ సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ నేతృత్వంలోని బృందం హైదరాబాద్ వస్తుందని ఆయన చెప్పారు. భేటీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి (ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్) జయేష్ రంజన్, ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ అండ్ ఎక్సటర్నల్ ఎంగేజ్‌మెంట్), ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్ అండ్ ఎనర్జీ స్టోరేజ్ డాక్టర్ ఎస్కే శర్మ, ఫాక్స్ కాన్ నుంచి సంస్థ ఎస్బీజీ ప్రెసిడెంట్ బాబ్ చెన్ సీబీజీ జీఎం జొ వూ చీఫ్ క్యాంపస్ ఆపరేషన్స్ ఆఫీసర్ క్యాథీ యాంగ్ సీఎస్‌బీజీ డిప్యూటీ జీఎం సూ, షొ కూ సీ-గ్రూప్ మేనేజర్ సైమన్ సంగ్ సంస్థ భారత దేశ ప్రతినిధి వీ లీ (ఎ ఒవవ) తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో భారాస విలీనం ఖాయం

గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్-యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

# జమ్మూకాశ్మీర్‌లో మోగిన ఎన్నికల నగారా

తీసుకున్నామని.. ఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. మొత్తం మూడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. సెప్టెంబర్18న తొలిదశ, 25న రెండో దశ, అక్టోబర్1న మూడో దశ ఎన్నికలు జరుగుతాయి. ఫలితాలు అక్టోబర్4న వెలువడతాయి. మొత్తం 90 నియోజకవర్గా లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అటు హర్యానలోని 90 నియోజకవర్గాలకు ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 1న సింగిల్‌ఫేజ్‌లో పోలింగ్ జరగనుంది. ఫలితాలు 4న వెలువడతాయి. అక్టోబర్6 వరకూ రాష్ట్రంలో కోడ్ కొనసాగుతుంది. కాగా జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత ఇదే తొలి అసెంబ్లీ ఎన్నికలు. ఆగస్టు 9న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ తన బృందంతో జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించారు. వీలైనంత త్వరగా ఇక్కడ ఎన్నికలు నిర్వహించేందుకు కమిషన్ కట్టుబడి ఉందని చెప్పారు. 2024 సెప్టెంబర్ 30లోగా జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. వీలైనంత త్వరగా జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని, అక్కడ ఎన్నికలు నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఎన్నికల సంఘం ప్రకారం.. ఉత్తర కాశ్మీర్‌లోని జిల్లాల్లో చాలా సవాళ్లు ఉన్నాయి. ఇక్కడ చాలా ప్రాంతాలు సున్నితమైనవిగా పరిగణించబడుతున్నాయి. ఉత్తర కాశ్మీర్‌లో అనంత్‌నాగ్, బారాముల్లా, బుద్గాం, బందిపూర్, గందర్‌బల్, కుప్వారా, కుల్గాం, పుల్వామా, షోపియాన్, శ్రీనగర్ జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడగా, దక్షిణ కాశ్మీర్‌లో కథువా, సాంబా, రియాసి, జమ్ము, ఉధంపూర్ వంటి జిల్లాలు సున్నిత జిల్లాలుగా పరిగణించబడ్డాయి. జమ్మూ కాశ్మీర్‌లో ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించవచ్చని వర్గాల సమాచారం. జమ్మూకశ్మీర్‌లో చివరిసారిగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఏడాది కూడా ఐదు దశల్లో ఎన్నికలు జరిగాయి. బీజేపీ, పీడీపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. మెహబూబా ముఫ్తీ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2018లో సార్వత్రిక ఎన్నికలకు ముందు భాజపా కూటమిని విచ్ఛిన్నం చేయడంతో మెహబూబా ముఫ్తీ ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత 2019లో లోక్‌సభ ఎన్నికలు జరిగాయి కానీ అసెంబ్లీకి ఎన్నికలు జరగలేదు. జమ్మూ కాశ్మీర్‌లో డీలిమిటేషన్ తర్వాత, అసెంబ్లీలో మొత్తం సీట్లు 114 సీట్లకు పెరిగాయి. వాటిలో 24 సీట్లు పీవోకే పరిధిలోకి వస్తాయి. మిగిలిన 90 సీట్లలో 43 సీట్లు జమ్మూ డివిజన్‌లో, 47 సీట్లు కాశ్మీర్ డివిజన్‌లో ఉన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో 87 స్థానాలకు పోలింగ్ జరిగింది. పీడీపీకి అత్యధికంగా 28 సీట్లు వచ్చాయి. దీంతో పాటు బీజేపీకి 25, నేషనల్ కాన్ఫరెన్స్‌కు 15, కాంగ్రెస్‌కు 12 సీట్లు వచ్చాయి. మూడు స్థానాలు ఇండిపెండెంట్లకు, 4 ఇతరులకు దక్కాయి. హర్యానాలోని 90 స్థానాలకు ఒకే దశలో ఎన్నికలు నిర్వహించవచ్చు. ప్రస్తుతం ఇక్కడ బీజేపీ ప్రభుత్వం ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 40 సీట్లు గెలుచుకుంది. మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం అయ్యారు. ఎంపీ అయిన తర్వాత నాయబ్ సింగ్ సైనీ ఇక్కడ సీఎంగా ఉన్నారు. మరోవైపు మహారాష్ట్రలో కూడా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక్కడి 288 స్థానాలకు ఎప్పుడు ఓటింగ్ జరగనుందో తర్వాత తెలుస్తుంది. ఇక్కడ బీజేపీ-శివసేన (షిండే వర్గం) ప్రభుత్వం ఉంది. జార?ండ్‌లో 81 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఇక్కడ జేఎంఎం-కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.

### నామినేటెడ్ ఎమ్మెల్సీలుగా అమీర్ అలీఖాన్,

# ప్రొ.కోదండరామ్ ప్రమాణం

తెలిపారు. ఉద్యమకారులు, అమరవీరుల ఆకాంక్షల మేరకు పని చేస్తానని అన్నారు. అనేక మంది బలిదానాలు చేయడం వల్లే తాము ఈ స్థానంలో ఉన్నట్లు గుర్తుచేసుకున్నారు."ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎజెండా మీదకు తీసుకురాగలిగాను. మండలిలో సభ్యులుగా కావడం చాలా సంతోషంగా ఉంది. బాధ్యతతో ఉద్యమకారుల, ప్రజల, అమరుల ఆకాంక్షల మేరకు పని చేస్తాను. అనేక మంది బలిదానాల వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. తెలంగాణ రాష్ట్రం రావడం వల్లనే మాకు ఈ గుర్తింపు దక్కిందికాగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై రాష్ట్ర హైకోర్టు ఈ ఏడాది మార్చి 7వ తేదీన ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. దాసోజు శ్రవణ్‌కుమార్, కుర్రా సత్యనారాయణలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించాలంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 జులైలో చేసిన సిఫార్సులను అప్పటి గవర్నర్ తమిళిసై రద్దు చేయడం జరిగింది. తర్వాత వచ్చిన కాంగ్రెస్ సర్కార్? ఈ ఏడాది జనవరిలో ప్రొఫెసర్ కోదండరాం, అమీర్ అలీఖాన్‌లను ఆ ఎమ్మెల్సీ స్థానాల్లో నియమించడాన్ని హైకోర్టు కొట్టివేసిన సంగతి తెలిసిందే. దీనిపై సుప్రీం ధర్మాసనం తాజాగా స్టే ఉత్తర్వులిచ్చింది. ఆ స్థానాల్లో కొత్తవారి భర్తీని నిలిపివేయాలన్న పిటిషనర్ల విజ్ఞప్తిని తోసిపుచ్చింది. కొత్తవారి నియామకాలను ఆపలేమని తేల్చిచెప్పింది.

# రుణమాఫీ జరగలేదు

## - నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధం: కేటీఆర్

హైదరాబాద్, (ప్రజా మంటలు):

రుణమాఫీ పేరిట సీఎం రేవంత్ రెడ్డి మోసానికి తెరలేపారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రుణమాఫీ మొత్తం బోగస్ అని.. మిలియన్ డాలర్ల జోక్‌గా తేలిపోయిందని విమర్శించారు. అందుకే దాని నుంచి అటెన్షన్ డైవర్షన్ చేయడానికే ఈ రకమైన విన్యాసాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ చెబుతున్న ఈ రుణమాఫీ.. స్వతంత్ర భారత దేశంలోనే రైతులకు జరిగిన అతిపెద్ద మోసమని కేటీఆర్ మండిపడ్డారు. ఒక దారుణమైన దగా, ఒక మాయ అని అన్నారు. రైతన్నలతో క్రూరమైన పరిహాసం ఆడిందని కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డారు. అడ్డగోలు ఆంక్షలు, అర్థం లేని షరతులు, కూతలు-కోతలతో రైతు రుణమాఫీ ఉందన్నారు. అన్నదాతలను కాంగ్రెస్ పార్టీ నిండా ముంచిందని అన్నారు. అర్హులైన రైతుల్లో సగం మందికి కూడా రుణమాఫీ జరగలేదని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ కోసం 40వేల కోట్లు అవుతుందని రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ముందు చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక సంవత్సరం నేను కడుపుగట్టుకుంటే ఈ డబ్బును అనాయసంగా కట్టేయొచ్చని రేవంత్ చెప్పిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఎన్నికలు అయిపోగానే మళ్లీ ఈ లెక్క మారింది.. 31వేల కోట్లతో రుణమాఫీ చేయాలని కేబినెట్ తీర్మానించిందని తెలంగాణ సీఎంవో జూలైలో ఒక ట్వీట్ చేసిందని తెలిపారు. రుణం తీసుకున్న ప్రతి ఒక్కరూ అర్హులే అని ఎన్నికల ముందు చెప్పారని.. ఇప్పుడు కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రుణమాఫీ లెక్కలు చూస్తే.. ఉద్యోగికి రుణమాఫీ కట్.. పెన్షనర్‌కు కట్.. ఇన్‌కం ట్యాక్స్ కట్టేటోళ్లకు కట్.. రేషన్ కార్డు లేకుంటే కట్ చేశారని కేటీఆర్ అన్నారు. ఇవన్నీ ఎన్నికల ముందు చెప్పలేదని అన్నారు. సీఎం అంటే నిజానికి చీఫ్ మినిస్టర్.. కానీ ఇప్పుడు కటింగ్ మాస్టర్‌లా పరిస్థితి అయిపోయిందని ఎద్దేవా చేశారు. 60 శాతం మందికి ఎగ్గొట్టి.. కేవలం 40 శాతం మందికి చేసి.. 100 శాతం రుణమాఫీ చేశామని చెప్పుకుంటున్న మొట్ట మొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఇంతకుమించిన దగా, మోసం, రైతు ద్రోహం మరొకటి ఉండదని విమర్శించారు. సవాలక్ష కొర్రీలు, దిక్కుమాలిన ఆంక్షలతో మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను బ్యాంకులు, అధికారుల చుట్టూ పడిగాపులు గాచే పరిస్థితి తీసుకొచ్చారని అన్నారు. అంకెలు మార్చి.. రంకెలు వేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు. మార్పు మార్పు అని రైతులను ఏమార్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మొదటి మోసం.. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేవుడి మీద ఒట్లు పెట్టి రెండో మోసం.. కేసీఆర్ మీద ద్వేషం.. సకలజనులకు మోసం.. అనేది ప్రభుత్వ పాలసీగా ఉందని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ మోసం, రెండు లక్షల ఉద్యోగాలు మోసం.. ఆడబిడ్డలకు నెలకు రూ.2500 మోసం, తులం బంగారం మోసం, విద్యార్థులకు 5 లక్షల భరోసా కార్డు మోసం, 4వేల నిరుద్యోగ భృతి మోసం, జాబ్ క్యాలెండర్ మోసం, దళితులకు 12లక్షలు ఇస్తామన్న మోసం, ఆటో అన్నలకు ఏడాదికి 12 వేలు మోసం, రైతు కూలీలకు నెలకు వెయ్యి మోసం, కౌలు రైతులకు రైతు భరోసా మోసం.. మొత్తంగా చూస్తే రుణమాఫీనే అతిపెద్ద మోసం అని విమర్శించారు. రుణమాఫీకి ఎన్నికల ముందు చెప్పింది 40వేల కోట్లు, కేబినెట్ తీర్మానంలో చెప్పింది 31వేల కోట్లు, బడ్జెట్‌లో చెప్పింది 26వేల కోట్లు అని చెప్పారని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ ఆఖరకు నిన్నటివరకు జరిగిన రుణమాఫీ కేవలం 17,934 కోట్లు మాత్రమే అని తెలిపారు. 22,37,748 మందికి మాత్రమే రుణమాఫీ జరిగిందని చెప్పారు. ఇన్ని కోతలు పెట్టి.. పంద్రాగస్టులోపు రుణమాఫీ చేస్తామని దేవుళ్ల మీద ఒట్లు పెట్టి.. చిల్లర మాటలు, చిల్లర కూతలు అని విమర్శించారు. ఇందులో కూడా ఎన్ని వస్తాయో, ఎన్ని ఖాతాల్లో పడతాయో, దానికి సంబంధించి ఎన్ని కటింగ్‌లు ఉంటాయో తెలియదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మొదటి దఫాలో ఒకటే టర్మ్‌లో 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ చేశామని కేటీఆర్ చెప్పారు. మొదటి టర్మ్‌లో లక్ష రూపాయల వరకే రుణమాఫీ చేస్తే.. 35 లక్షల మంది రైతులకు 17వేల కోట్ల రుణమాఫీ అయ్యిందని అన్నారు. ఇప్పుడు రెండు లక్షల రుణమాఫీకి కూడా 17,934 కోట్లు అవుతుందని ప్రశ్నించారు. ఈ ఒక్క లెక్కతో కాంగ్రెస్ రుణమాఫీ ఎంత దగానో, ఎన్ని లక్షల మందిని ముంచారో అర్థమవుతుందని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు రుణమాఫీ చేసి, రైతుబంధు కూడా వేశామని చెప్పారు. మొత్తంగా చూస్తే.. 72వేల కోట్ల రైతుబంధును అకౌంట్లలో డిపాజిట్ చేశామని తెలిపారు. అదే సమయంలో దాదాపు 30వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు. అంటే రైతులకు రుణమాఫీ, రైతుబంధు రూపంలో లక్ష కోట్లు ఇచ్చామని స్పష్టం చేశారు. వానకాలానికి ఇవ్వాల్సిన రైతుభరోసా 11,400 కోట్లు ఎగ్గొట్టావ్ కదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జూలైలో రైతుబంధు పడేదని.. ఇవాళ రైతుబంధు పడిందా? అని అడిగారు. రైతుబంధు ఇచ్చే సూచన కూడా కనిపించడం లేదని అన్నారు. మొన్న యాసంగిలో ఎకరానికి 7500 ఇవ్వలేదని.. అప్పుడు 4వేల కోట్లు ఎగ్గొట్టారని కేటీఆర్ విమర్శించారు. రైతుభరోసా కింద ఓవరాల్‌గా ఇవ్వాల్సిన 15వేల కోట్లలో అది ఇవ్వలేదు. రైతు రుణమాఫీ కింద 17వేలు ఇచ్చి ఫోజులు కొడుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ దగా, మోసం అని అన్నారు. రైతులను నమ్మించి తడి గుడ్డతో గొంతు కోసినవాడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. పాత గోడకు కొత్త సున్నం వేసినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. నీ అడ్డమైన ఫీట్లు చూసి.. ఇన్ని రకాల మోసాలు చేయొచ్చా అని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వాళ్లు కూడా ఆగమవుతున్నారని అన్నారు. బీజేపీలో బీఆర్ఎస్ త్వరలోనే విలీనం అవుతుందని, ఆ వెంటనే కేసీఆర్ గవర్నర్, కేటీఆర్ కేంద్రమంత్రి కాబోతున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని వ్యంగ్యంగా మాట్లాడారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శుక్రవారం ప్రెస్‌మీట్ పెట్టి మరీ.. రైతు రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని కేటీఆర్ ఎండగట్టారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించిన కేటీఆర్.. రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడని%౯% అలా నేను కూడా స్టోరీలు చెప్పగలనని అన్నారు. ' రేవంత్ రెడ్డి తొందరలోనే అమెరికా అధ్యక్షుడు కాబోతున్నాడు. మనోడు అమెరికా అధ్యక్షుడు అయితడని.. మొన్ననే కేజీఎఫ్‌లో ఏదో మీటింగ్ పెట్టి ఆయనెవరో చెప్పారు కదా.. ఈయనే అయితడేమో మరి' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ట్రంప్ సరిపోతలేదని.. రేవంత్‌ను పిలుస్తున్నారేమో అని వెటకారంగా అన్నారు. మాకు రాజీనామాలు కొత్త కాదు.. రేవంత్ రెడ్డికి మోసాలు కొత్త కాదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి మాట తప్పిన సన్నాసి ఎవరని ప్రశ్నించారు. మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంపై కూడా కేటీఆర్ స్పందించారు. మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. యథాలాపంగా మాట్లాడుతూ ఒక్క మాట అన్నానని.. అందుకే క్షమించాలని సోదరీమణులను అడిగానని చెప్పారు. తాను ముందుకొచ్చి ఆ మాట మాట్లాడానని తెలిపారు. సబితక్క, సునీతక్క, కోవా లక్ష్మక్క గురించి పనికిమాలిన మాటలు మాట్లాడినందుకు క్షమాపణలు చెప్పే ఇంగితం గానీ, సంస్కారం గానీ ఉందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. సంస్కారం ఉంటే క్షమాపణ చెప్పాలని కోరారు.సంపూర్ రుణమాఫీ జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రచారంపై ప్రశ్నించారు. వంద శాతం రుణమాఫీ ఎక్కడ జరిగిందని కాంగ్రెస్ నాయకులను ఆయన ప్రశ్నించారు. రుణమాఫీపై మీరు చెప్పిన మాటల్లో నిజం ఒక్క శాతం నిజం ఉన్నా సరే.. సెక్యూరిటీ లేకుండా నీ కొడంగల్ నియోజకవర్గానికి రావాలని సవాలు విసిరారు. కొడంగల్ నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని చెబితే అక్కడికక్కడే రాజీనామా చేస్తానని అన్నారు. రాజకీయాలు వదిలేసి.. ఇంట్లోనే కూర్చుంటానని స్పష్టం చేశారు. రుణమాఫీ జరిగిందని నువ్వు చెప్పింది నిజమైతే కొడంగల్‌లో ఏ ఒక్క గ్రామంలో అయినా చర్చ పెడదామని కేటీఆర్ సవాలు విసిరారు. కొడంగల్‌లో మాత్రమే కాదని.. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో చాలా ఊర్లు తిరిగి.. ఈ పచ్చి మోసాన్ని ఎండగడతామని స్పష్టం చేశారు. దమ్ముంటే ముఖ్యమంత్రి తన సవాలును స్వీకరించాలని అన్నారు. కొడంగల్‌లో కాకుంటే ఉమ్మడి పాలమూరులోని ఏ నియోజకవర్గంలో అయినా చర్చకు రెడీనా అని తెలిపారు. నీ సొంతూరు కొండారెడ్డిపాలెంలో అయినా సరే వంద శాతం రుణమాఫీ జరిగిందని రుజువు చేయాలని సవాలు విసిరారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా వంద శాతం చేశామని చెప్పుకోవడం సంపూర్ణంగా దిగజారడమే అని కేటీఆర్ మండిపడ్డారు. రుణమాఫీ కాలేదని చాలామంది రైతులు ఆందోళనలో ఉంటే.. సంబరాలు చేసుకుంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ పచ్చి మోసం, దగా అని పునరుద్ఘాటించారు. రైతులను మోసం చేసినందుకు ముఖ్యమంత్రి మీద చీటింగ్ కేసు పెట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో రంకెలు వేస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కొండల్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటన విజయవంతమైనట్లు ఉంది.. అదే రేవంత్ అమెరికా టూర్ ఆ స్థాయిలో వర్కవుట్ అయినట్టు లేదు.. దీంతో ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయిందని అన్నారు. పైగా రేవంత్ రెడ్డి లేని టైమ్‌లో తిరుపతి రెడ్డి ప్రచారం కూడా బాగానే జరిగిందని చెప్పారు. కుటుంబంలో మిగతా సభ్యులు దూసుకెళ్తున్నారనే బాధనా? తాను లేనప్పుడు భట్టి చాలా తిరిగారని భయమో? అధిష్ఠానం ఏదైనా అదిలిస్తుందేమోనని భయమో తెలియదు గానీ.. మొత్తానికి ఆ ఫ్రస్ట్రేషన్‌లో రంకెలు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. పంద్రాగస్టుకు స్పీచ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని చెప్పారని కేటీఆర్ అన్నారు. ఈ విషయం తమకు తెలియక.. పిచ్చోళ్లలెక్క ఇన్ని రోజులు ఉత్తర భారతదేశానికి వెళ్లామని ఎద్దేవా చేశారు. ఇంత గొప్ప ముఖ్యమంత్రిని ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు చూస్తుంటే ఆయన మానసిక సంతులనం మీద అనుమానం కలుగుతుందని కేటీఆర్ అన్నారు. పాపం ఆయనకు ఏదో అయినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని వెంటనే వైద్యులకు చూపించాలని ఆయన కుటుంబసభ్యులకు సూచించారు. పిచ్చోడి చేతిలో రాయిలా మారితే రాష్ట్రానికి ప్రమాదమని అన్నారు. రేవంత్‌కు సంబంధించిన అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటపడుతుండటంతో ఆయనలో అసహనం, ఫ్రస్ట్రేషన్ పెరిగిపోయిందని విమర్శించారు. దీంతో తిట్లు, బూతులు మాట్లాడుతున్నారని అన్నారు. లాగులో తొండలను తోలుతా, చెట్టుకు కట్టేస్తా, చంపేస్తా, నరికేస్తా, ఏట్ల దుంకు, గుడ్లతో గోళీలు ఆడుతా అనే మాటలు మానేయాలని రేవంత్‌కు సూచించారు. నువ్వు కాదు.. సెక్యూరిటీ లేకుండా వెళ్తే రైతులే నిన్ను ఫుట్‌బాల్ ఆడతారని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి దివాళాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు అన్నారని గుర్తుచేశారు. రుణమాఫీ జరిగింది హరీశ్‌రావు అర్జెంట్‌గా రాజీనామా చెయ్యి అని చిల్లరగాళ్లు పోస్టర్లు పెట్టారని అన్నారు. రుణమాఫీ ఎక్కడ జరిగిందో చెప్పించాలని సవాలు విసిరారు. ఒక విజన్ లేదు, విధానం లేదు, డొల్ల మాటలు, కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారని అన్నారు.

# ఒడిదొడుకులతో అత్తెసరుగా సాగిన విద్యాభ్యాసం



## సమాజం నేర్పినదే ఎక్కువ

**- సామాజిక తత్వవేత్త బి ఎస్ రాములు**

**- దూలిపాళ అరుణ, రచయిత్రి 8712342323**

**(నిన్నటి సంచిక తరువాయి)**

**(ప్రసిద్ధ కథకులు, నవలాకారులు, సాహిత్య విమర్శకులు, సామాజిక తత్వవేత్త బి.ఎస్. రాములు గారి 75వ జన్మదిన వజ్రోత్సవ సందర్భంగా బి.ఎస్.రాములుగారితో ప్రత్యేక ముఖాముఖి)**

8. మీ మొట్టమొదటి కథ ఏది?

జ:- నేను 1964 నుండి అనేక కవితలు, పాటలు బాల సాహిత్యగేయాలు, పత్రికలకు ఉత్తరాలు రాసేవాడిని. ఆనాటి పత్రికల్లో కొన్ని అచ్చు అయ్యాయి. స్కూల్ మ్యాగజైన్ 'స్రవంతి'లో 1966లో ప్రకృతి వర్ణన గురించిన పద్యాలు వచ్చాయి. 1968 జనవరిలో బాలమిత్రలో నేను రాసిన కథ 'జగిత్యాల కథ' అనే పేరుతో వచ్చింది. అంతకుముందే డిటెక్టివ్ నవలలు, కథలు చదువుతూ ఉండడం వల్ల రాయడం అలవాటయింది. ప్రత్యేకంగా యువతరాన్ని ప్రోత్సహించే వాతావరణం అప్పటికి పత్రికల్లో లేదు. 1979 లో విరసంలో చేరాక కథలు రాసేవాళ్ళు తక్కువున్నారని కథలు రాయాలనుకొని రాయడం మొదలుపెట్టాను. పాటలు, వచన కవిత్వం తగ్గించాను. అట్లా 1979 లో ఆధునిక కథలు రాయడం మొదలైంది. బాలమిత్రలో కథ వచ్చిన తరువాత తొమ్మిదేళ్లకు 'ఇంటర్వ్యూ' అనే పేరుతో పత్రికల్లో కథ అచ్చుయింది. దాన్నే 'బతుకు నేర్పిన పాఠం' గా పుస్తకంలో వేశాను. ఈ కథను విహారి గారు అత్యుత్తమ కథగా పేర్కొన్నారు. కాకతీయ కెనాల్ పనుల్లో చేయిస్తున్న వెట్టిచాకిరీ గురించి రాసిన 'తిరుగుబాటు కథ' సృజనలో వచ్చింది. అట్లా విప్లవకథలు రాశాను. ఆ తర్వాత 1990 నుండి బిసి, ఎస్సీ, ఎస్టీల కథలు నవలలు రాస్తూ వస్తున్నాను. 1982లో 'బతుకు పోరు' నవల వెలువడింది. అయిదు ముద్రణలు వెలువడ్డాయి. దానిపై 40 వ్యాసాలు, రెండు ఎమ్ ఫిల్స్ ప్రచురించబడ్డాయి. ఈ నవలతో నన్ను ఆంధ్ర గోర్కీ, ఆంధ్ర లూసన్ అని ప్రశంసించారు. 2013లో చూపు నవల 2017లో 'జీవనయానం' నవల వెలువడ్డాయి. 175 కథలు రాసినప్పటికీ కొన్ని మాత్రమే దొరికాయి. కొన్ని అచ్చు కాకుండానే పోయాయి. 15 కథల సంపుటాలు అచ్చు వేశాను. 3 కథల సంపుటాలు ఇంగ్లీషులోకి అనువాదమయ్యాయి. 'బతుకుపోరు' నవల ఇంగ్లీషులో వచ్చింది. నేను రాసిన 8 నవలల్లో 3 మాత్రమే అచ్చయ్యాయి. కొన్ని పోగొట్టుకున్నాను.

9. తెలుగు సాహిత్యంలో ఇన్ని ప్రక్రియల్లో, తాత్విక రంగంలో దృష్టి సారించడానికి కారణం ఏదైనా ఉందా?

జ :- ఉంది. చరిత్ర పరిణామమే ఆ కారణం. అది చరిత్ర ఇచ్చిన అవకాశం, అనివార్యత.

10. తెలంగాణ సాహిత్యకారునిగా మీరు ఎదుర్కొన్న వివక్షతలేమిటి?

జ :- చాలా వివక్షతలు ఎదుర్కొన్నాము. తెలుగు వాళ్లంతా ఒకటి తెలుగు భాష ఒకటి అని 1956 నవంబర్ 1 న ఆంధ్రప్రదేశ్ సమైక్య రాష్ట్రం ఏడవ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటినుండి మా కష్టాలు మొదలయ్యాయి. భాష ఒకటే అన్నవాళ్ళు మా భాష అర్థం కావడం లేదన్నారు. సురవరం ప్రతాపరెడ్డి గారు ఉన్నప్పుడు తెలుగు మాసపత్రిక, స్రవంతి, గోలకొండ పత్రికలలో ఆంధ్ర ప్రాంత రచనలు కూడా అచ్చు వేసేవారు. ఎప్పుడైతే ఆంధ్రప్రాంతం నుండి సంపాదకులు, ఉప సంపాదకులు, సాహితీపరులు వచ్చి ఇక్కడ స్థిరపడుతున్నారో వాళ్లకు ఒక రకమైన గర్వం పెరిగి తెలంగాణ భాషను భాష కాదన్నారు. రాష్ట్రం ఏర్పడిన 4, 5 ఏళ్ళకే మన భాషను తెలంగి, బేడంగి అని అవహేళన చేయడం మొదలుపెట్టారు. తత్వశాస్త్రం పట్ల నాకు చిన్నప్పటి నుండి ఆసక్తి. మా నాన్నతో పాటు బొంబాయిలో బట్టలమిల్లు కార్మికునిగా పనిచేసిన మా మేనమామ ఇంట్లో గృహ గ్రంథాలయం ఉండేది. పురాణాలు, వైద్య గ్రంథాలు, ఉపనిషత్తులు మొదలైనవి తీసుకొని చదివేవాడిని. మా పెదనాన్న అచలతత్వంగా ప్రాచుర్యం పొందిన అద్వైత శాఖకు 50 ఏండ్ల పాటు గురువుగా కొనసాగారు. అయిదారుగురు స్నేహితులం పోటీపడి వందల వేల పుస్తకాలను చదివేవాళ్లం. డిటెక్టివ్ నవలలను కూడా తెగ చదివేవాళ్లం. రవీంద్రనాథ్ ఠాగూర్, మున్షీ ప్రేమ్ చంద్, శరత్ బాబు, కోడూరి కౌసల్యాదేవి, రంగనాయకమ్మ, శ్రీశ్రీ, దాశరథి, సినారె, ఉమర్ ఖయ్యామ్ తదితరుల రచనలను బాగా చదివేవాళ్లం. అలా కథలు, నవలలు, కవిత్వం, సాహిత్య విమర్శ , అర్థశాస్త్రాల మీద ఆసక్తి కలిగింది. చందమామ, బాలమిత్రల్లోని బాల సాహిత్యం మా వ్యక్తిత్వాలను తీర్చి దిద్దాయి. 10వ తరగతిలో ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్ చదువుకోవడం వల్ల ఈ శాస్త్రాలపై విద్యార్థిగా ఉన్నప్పటి నుండే ఆసక్తి పెరిగింది. అలా సాహిత్యం, భావజాల పరిణామం ఎన్ని మలుపులు తిరిగిందో అన్ని మలుపుల్లోనూ వీటన్నిటి గురించి మారిన అవగాహనననుసరించి రాస్తూ వచ్చాను. అలా నా రచనలు, భావాలు, వైవిధ్యభరితంగా పరిణామం చెందుతూ వచ్చాయి.

11. మీ 'కథలబడి' పుస్తకాన్ని సాహిత్య అలంకార శాస్త్రంగా పేర్కొనడానికి కారణం ఏమిటి?

జ :- అలా పేరు పెట్టినందుకు డా. సి. నారాయణ రెడ్డి గారు, రావూరి భరద్వాజ గారు ఎంతగానో సంతోషించారు. సినారె గారు దాన్ని ఆవిష్కరించారు. రావూరి భరద్వాజ గారు ముందుమాట రాశారు. ఇద్దరు జ్ఞానపీఠ అవార్డు గ్రహీతల ప్రశంసలు పొందిన పుస్తకం ఇది. నేను డి ఓ ఎల్, బి ఓ ఎల్ పాఠ్యాంశాలుగా కావ్యాలంకార సంగ్రహం, ప్రతాపరుద్ర యశోభూషణం, ఆనంద వర్ధనుడు, భరతుడు, ధ్వని, రస, వక్రోక్తి సిద్ధాంతాలు చదువుకున్నాను. నవరసాలతో పాటు అనంతరసాలు, స్థాయి భావాలతో రసస్పష్టి గురించి అధ్యయనం చేశాను. ఆధునిక ప్రక్రియలలో వీటిని సాధించడం, సమర్థవంతంగా, ప్రతిభావంతంగా చిత్రించడం కోసం 'కథలబడి' సాహిత్య అలంకార గ్రంథం రాయడం జరిగింది.

విప్లవోద్యమంలో పనిచేసినప్పుడు కథలు ఎట్లా రాయాల్నో తెలిపి చాలా మందితో కథలు రాయించాను. 1984 నుండి 1990 వరకు పూర్తి కాలం కార్యకర్తగా పని చేస్తూ దేశమంతటా పర్యటన చేశాను. 1990 ఏప్రిల్ లో బహిరంగ జీవితంలోకి వచ్చాక బిసి ఎస్సీ ఎస్టీ మైనారిటీల సామాజిక అభివృద్ధి కోసం భారత రాజ్యాంగ పరిధిలో కృషి చేయడం ప్రారంభించాను. అట్లా 1992లో "దళిత రచయితల కళాకారుల మేధావుల ఐక్య వేదిక" ఏర్పాటు చేయడం జరిగింది. దానికి వ్యవస్థాపక అధ్యక్షునిగా రాష్ట్రమంతటా సభలు, సమావేశాలు నిర్వహించాం. యువతరాన్ని సాహిత్యకారులుగా తీర్చడానికి కథ, పాట, ప్రసంగం, వ్యాసరచన తదితర ప్రక్రియల్లో శిక్షణా తరగతులు నిర్వహించాం. శిక్షణా తరగతులకు ఒక పాఠ్య ప్రణాళిక ఉండాలని 'కథలబడి' రాయడం జరిగింది. అలాగే పాటల గురించి, పాట పుట్టుక గురించి రాయడం జరిగింది. వాటితో వందలాదిమంది యువకులు ఎదుగుతూ వచ్చారు. సమస్త వర్ణ, వర్గ, కుల, లింగ, జాతి, మత, ప్రాంత, దేశ, భాష వివక్షతలను, అసమానతలను నిర్మూలించడానికి 'దరకమే' ఐక్య వేదిక సాహిత్య సామాజిక సాంస్కృతిక రంగాలలో కృషి చేస్తుందని ప్రకటించాము. అప్పటిదాకా వచ్చిన కథలు వాటి శైలీ శిల్పం, కథా వస్తువుకు భిన్నంగా మాదైన కథా వస్తువు, శైలీ శిల్పం రూపొందించుకోవాల్సి వచ్చింది. అలా కథా ప్రారంభం, పాత్రలు, సంఘటనలు, కథ ముగింపు మొదలైనవన్నీ ఉత్పత్తి కులాలైన, సేవా కులాలైన శూద్ర, అతి శూద్రుల జీవితం, సంస్కృతి, భాష వారి ఆశలు చిత్రించడం, జీవితం పట్ల ఆశ, విశ్వాసం, '%ఖవ ఝఱ ఱఅఅ%' అనే దృష్టి కోణాన్ని ఇవ్వడం అవసరం. అంతకుముందు సాహిత్యంలో వీరంతా బలిపశువులైనట్లు విషాదాలు, అణచివేత మాత్రమే చిత్రించేవారు. దాన్ని అధిగమించి జీవితాన్ని ఎట్లా గెలుచుకోవాలో చెప్పడం అవసరం. అందువల్ల దరకమే ఐక్య వేదిక ఏర్పడ్డాక మొత్తం సాహిత్యరంగంలో ఒక మార్పు మొదలయింది. అందుకు అలంకార శాస్త్రంగా 'కథలబడి' పాఠ్యగ్రంథంగా ఉపయోగపడింది.

**(మిగిలిన ఇంటర్వ్యూ రేపు కొనసాగుతుంది)**

# దేశ వ్యాప్తంగా మిన్నంటిన వైద్యుల ఆందోళనలు

**- అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున నిరసనలు**

**- ఆందోళనల్లో పాల్గొన్న వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు**

**- మమత రాజీనామా చేయాలంటూ బీజేపీ నిరసన**

**- ప్రభుత్వం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం**

**- ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యమంటూ వ్యాఖ్యలు**

**- హత్య కేసులో సీబీఐ దర్యాప్తు ముమ్మరం**

కోల్‌కతా (ప్రజా మంటలు):

కోల్‌కతా హత్యాచార ఘటన దేశాన్ని కుదిపేస్తోంది. వైద్యురాలి హత్యాచారం తర్వాత నెమ్మదిగా ఆందోళనలు సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా అల్లరిమూకలు.. ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేందుకు ప్రయత్నించడంతో తాజాగా ఈ ఆందోళనలు మరింత ఉధృతం అయ్యాయి. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో వైద్యులు, నర్సులు, మహిళా సంఘాలు, రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. తాజాగా కోల్‌కతా ఆర్‌జీ కర్ ఆస్పత్రి దగ్గర బీజేపీ శ్రేణులు ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. సీజీఓ కాంప్లెక్స్ వెలుపల ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారుల్ని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులకు-బీజేపీ శ్రేణుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ఇదిలా ఉంటే కోల్‌కతా ఘటనకు నిరసనగా శనివారం ఉదయం 6 గంటల నుంచి దేశవ్యాప్తంగా అన్ని ఆస్పత్రుల్లో వైద్య సేవలను నిలిపివేయనున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ప్రకటించింది. ఎమర్జెన్సీ వైద్య సేవలకు మాత్రం మినహాయింపు ఉంటుందని తెలిపింది. అత్యవసర సేవలందించే క్యాజువాలిటీలు పని చేస్తాయని ప్రకటనలో పేర్కొంది. కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటన భారతీయుల్ని తీవ్రంగా కలిచివేస్తోంది. ఆమె హత్యాచారానికి గురైన తీరు గుండెల్ని పిండేస్తోంది. అత్యంత క్రూరంగా ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లుగా పోస్టుమార్టం రిపోర్టు తేటతెల్లం చేస్తోంది. బాధితురాలు తీవ్రంగా ప్రతిఘటించినట్లుగా కూడా అర్థమవుతోంది. ఆమె చాలా ఘోరంగా హింసకు గురైనట్లుగా ఘటనాస్థలిని బట్టి స్పష్టమవుతోంది. ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం విచారణ తాత్సారం చేయడంతో కోల్‌కతా హైకోర్టు జోక్యం పుచ్చుకుని సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఇక దర్యాప్తు బృందం.. సంఘటనాస్థలిని పరిశీలించి వెళ్లిన కొన్ని నిమిషాల వ్యవధిలోనే అల్లరిమూకలు ఆర్‌జీ కర్ ఆస్పత్రిలోకి ప్రవేశించి ఆధారాలు చెరిపేసే ప్రయత్నం చేశారు. కాగా ఈ కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, ఘటన జరిగిన ఆర్‌జీ కర్ ఆస్పత్రి యాజమాన్యం, పోలీసుల తీరుపై కలకత్తా హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కోల్‌కతా పోలీసుల వైఫల్యంతో ఈ కేసును ఇప్పటికే సీబీఐకి అప్పగించింది హైకోర్టు. ప్రభుత్వ యాజమాన్యంలో మెడికల్ కాలేజీ, ఆస్పత్రిలో ఆగస్టు 9న లేడీ డాక్టర్ దారుణంగా హత్యకు గురైంది. నైట్ డ్యూటీలో ఉన్న ఆమెపై అత్యాచారం చేసి, చంపేశారు. శుక్రవారం తెల్లవారుజామున కాలేజీ సెమినార్ హాలులో ఆమె మృతదేహం నగ్నంగా కనిపించింది. ఈ కేసులో సంజయ్ రాయ్ అనే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, పోస్టుమార్టం నివేదికలో ఆమె శరీరంలో 150 మిల్లిగ్రాముల వీర్యం దొరకడంతో ఇది సామూహిక అత్యాచారంగా బాధితురాలి తల్లిదండ్రులు హైకోర్టుకి తెలిపారు. ఇదిలా ఉంటే, గురువారం "రిక్లెయిమ్ ది నైట్" పేరుతో బాధితురాలికి న్యాయం జరగాలని వైద్యులు, మహిళలు పెద్ద ఎత్తున ఆస్పత్రి ముందు నిరసన తెలిపిన సమయంలో, ఓ గుంపు ఆస్పత్రికలోకి ప్రవేశించి విధ్వంసానికి పాల్పడింది. సాక్ష్యాలను నాశనం చేయాలనే ఉద్దేశంలో ఇలా వ్యవహరించారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నారు. తాజాగా ఈ విధ్వంసంపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. "ప్రభుత్వ యంత్రాంగం యొక్క సంపూర్ణ వైఫల్యం" విధ్వంసానికి దారితీసిందని చెప్పింది. రాష్ట్ర పోలీసుల వైద్య సదుపాయాలను, అక్కడ పనిచేస్తున్న వైద్యుల్ని రక్షించలేకపోతే దానిని మూసేయాలంటూ బెంగాల్ ప్రభుత్వంపై విరుచుకుపడింది. ముందస్తు ప్రణాళికతో జరిగిన విధ్వంసంపై మధ్యంతర నివేదిక సమర్పించాలని సీబీఐని హైకోర్టు ఆదేశించింది. విధ్వంసం గురించి రాష్ట్రం తరుపున కోర్టుకు విన్నవిస్తూ.. సుమారు 7000 మంది గుంపు వచ్చిందని, ఆ సంఖ్య అకాస్మత్తుగా పెరిగిందని, తమ దగ్గర వీడియోలు ఉన్నాయని, వారు బారికేడ్లు బద్దలు కొట్టారని, టియర్ గ్యాస్ ప్రయోగించామని, 15 మంది పోలీసులకు గాయాలయ్యాయని చెప్పింది. అయితే, వారి వాదనల్ని విన్న కోర్టు.. పోలీసులకు తెలియకుండా ఈ ఘటన జరిగిందని నమ్మడం చాలా కష్టమని వ్యాఖ్యానించింది. ఇంత అస్థిరమైన అంశంపై ప్రజా నిరసనలకు ఎందుకు అనుమతి ఇచ్చారో చెప్పాలని ప్రధాన న్యాయమూర్తి టీఎస్ శివజ్ఞానం నేతృత్వంలోని ధర్మాసనం డిమాండ్ చేసింది."సాధారణంగా పోలీసులకు ఇంటెలిజెన్స్ వింగ్ ఉంటుంది%ొ% హనుమాన్ జయంతి రోజున ఇలాంటివి జరిగాయి. 7,000 మంది గుమిగూడితే, పోలీసులకు తెలియదని నమ్మడం కష్టం." అని చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన వాదనల్ని కోర్టు తీవ్రంగా ఖండించింది. మీరు చర్యలు తీసుకుంటున్నారా..? నివారణ చర్యలు ఏమిటి..? అని కోర్టు ప్రశ్నించింది. బాధితురాలి తరుపున వాదించిన సీనియర్ న్యాయవాది బికాష్ రంజన్ భట్టాచార్య, పోలీసులు నిరసనకారుల వెనక దాక్కున్నారు అని వాదించారు. విధ్వంసం నుంచి క్రైమ్ సీన్‌ని కాపాడలేకపోయారని పోలీసులపై ఆరోపించారు. విధ్వంసానికి పాల్పడిన 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటనలకు సంబంధించి అన్ని విషయాలను సీబీఐకి ఇవ్వాలని కోల్‌కతా పోలీసులను కోర్టు ఆదేశించింది. కోల్‌కతాలో ట్రైనీ డాక్టర్‌పై హత్య, అత్యాచారం కేసులో సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. కేసు విచారణలో జాప్యం జరగడంతో విచారణను సీబీఐకి అప్పగించింది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్నప్పుడు, సీబీఐ ఆర్ జి కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్‌ను తన పరిధిలోనే ఉంచుకుంది. దర్యాప్తు సంస్థ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌ను కేసు విషయమై విచారించనుంది. కోల్‌కతా పోలీసుల విచారణలో సందీప్ ఘోష్ ప్రస్తావన కూడా వచ్చింది. మహిళా ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఘటనపై యావత్ దేశం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన పై దేశవ్యాప్తంగా ఆగ్రహం వెల్లువెత్తింది. ఢిల్లీ నుంచి బెంగాల్ వరకు నిరసనలు జరుగుతున్నాయి. కేసును ఎలాగైనా ఛేదించేందుకు సిబిఐ యాక్షన్ మోడ్‌లో ఉంది. ఈ కేసులో ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేశారు. ఈ క్రూరత్వం జరిగినప్పుడు సందీప్ ఘోష్ ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌గా ఉన్నారు. నిరసనల తరువాత అతడు వేరే మెడికల్ కాలేజీకి బదిలీ అయ్యారు. ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్‌పై గతంలో కూడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. కళాశాల మాజీ డిప్యూటీ సూపరింటెండెంట్ అక్తర్ అలీ కూడా సందీప్ ఘోష్‌పై పలు ఆరోపణలు చేశారు. తాను చాలా అవినీతిపరుడని అన్నారు. అతను విద్యార్థులను ఫెయిల్ చేసేవాడు. టెండర్ ఆర్డర్లపై 20శాతం కమీషన్ తీసుకుంటూ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో చేసే ప్రతి పనికి ఆర్జీ ట్యాక్స్ ద్వారా డబ్బులు దోచుకునేవారు. ఈ కేసులో బాధితురాలి కుటుంబ సభ్యుల వాంగ్మూలాలను కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసింది. రెండు సిబిఐ బృందాలు గురువారం ఆర్‌జి కర్ ఆసుపత్రికి చేరుకుని నిరసన తెలుపుతున్న విద్యార్థులను, ఆసుపత్రి ప్రిన్సిపాల్ సుహృతా పాల్‌ను విచారించాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 15 మంది వాంగ్మూలాలను నమోదు చేసిన సీబీఐ, ఆ వాంగ్మూలాల ఆధారంగా సందీప్ ఘోష్‌ను సీబీఐ విచారించనుంది. ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను వీలైనంత త్వరగా శిక్షించాలని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈరోజు వీధుల్లోకి రానున్నారు. తృణమూల్ కాంగ్రెస్ నేడు బెంగాల్ వీధుల్లోకి రానుంది. వచ్చే ఆదివారం నాటికి దోషులను ఉరి తీయాలని మమత అన్నారు. ఈ మేరకు ఆయన సీబీఐకి అల్టిమేటం ఇచ్చారు.

నేడు దేశవ్యాప్తంగా 24 గంటల పాటూ వైద్య సేవలు బంద్: ఇండియన్ మెడికల్ అసోసియేషన్

కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ అత్యాచారం, హత్యపై దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతున్నాయి. జూనియర్ డాక్టర్ హత్యకేసులో నిందితులను శిక్షించాలని ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. గత ఏడు రోజులుగా ఆరోగ్య సేవలు స్తంభించగా, తోటి విద్యార్థికి న్యాయం చేయాలంటూ జూనియర్ డాక్టర్లు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఔట్ పేషెంట్, అత్యవసర సేవలు నిలిచిపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. కాగా, ఆసుపత్రిని సందర్శించిన గవర్నర్ బోస్ సంబంధిత జూనియర్ వైద్యులతో మాట్లాడారు. దేశంలోని అన్ని నగరాల్లో వైద్యులు నిరసనలు తెలుపుతున్నారు. విధుల నుంచి బహిష్కరించిన బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా ట్రైనీ డాక్టర్ హత్యకు నిరసనగా రేపు దేశవ్యాప్తంగా అన్ని ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రకటించింది. 17వ తేదీ శనివారం ఉదయం 6 గంటల నుంచి 18వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల వరకు 24 గంటల పాటు వైద్య సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఉంటుంది. ఈ మేరకు అర్ధరాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. మరోవైపు జూనియర్ డాక్టర్ హత్యపై పశ్చిమ బెంగాల్ అర్ధరాత్రి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి మహిళా స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ఆందోళన హింసాత్మకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల అర్ధరాత్రి మహిళలు నిరసన తెలిపారు. ఆందోళనకారులుగా చెప్పుకుంటున్న దాదాపు 40 మంది వ్యక్తులు గురువారం అర్ధరాత్రి %=+% కార్ హాస్పిటల్‌లోకి చొరబడి విధ్వంసం సృష్టించారు. ఆందోళనకారులు ఆస్పత్రి ఆవరణలోకి చేరుకుని అత్యవసర విభాగం, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం, సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు.

# హైదరాబాద్‌లో కుంభవృష్టి

కేపీహెచ్‌బీ కాలనీ, ఆల్విన్‌కాలనీ, హైదర్‌నగర్‌లో భారీ వర్షం కురుస్తోందని.. పటాన్‌చెరు, రామచంద్రాపురం, అమీన్‌పూర్, అమీర్‌పేట, వెంగళరావు నగర్, యూసఫ్‌గూడ, ఐడీఏ బొల్లారం, గుమ్మడిదలలో అతి భారీ వర్షాలు పడుతున్నాయని జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు. రానున్న రెండు మూడు రోజులపాటు నగరవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ పేర్కొంది. దాంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని అధికారులు సూచిస్తున్నారు. భారీ వర్షాలతో చాదర్ ఘాట్, మలక్ పేటలలో వరద నీరు నిలిచింది. చాదర్ ఘాట్ నుంచి మలక్ పేట, దిల్‌సుఖ్‌నగర్ వెళ్లే మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఐటీ కారిడర్ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ స్తంభించిందని పోలీసులు తెలిపారు. రాత్రి వరకు నిరంతరాయంగా వర్షం కురుస్తోందని, నగర పౌరులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. నగరంలో హై అలర్ట్ జారీచేశారు. అత్యవసరమైతేనే బయటకు రావాలని హెచ్చరించారు. ఏదైనా అనుకోని విపత్తు సంభవిస్తే వెంటనే 040-21111111, 9000113667 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు. కాగా నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**రాష్ట్రంలో ఐదు రోజులు భారీ వర్షాలు..**

**ఈ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ!**

బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఐదు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. శుక్ర, శనివారాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. గంటకు 30-40కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. శుక్రవారం నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం నాడు వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం నాడు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ హన్మకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# కవిత బెయిల్‌కు.. భాజపాకి సంబంధం లేదు

**- కేంద్రమంత్రి బండి సంజయ్**



హైదరాబాద్ (ప్రజా మంటలు):త్వరలోనే కాంగ్రెస్‌లో భారాస విలీనం అవుతుందని భాజపా నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు ఏఐసీసీ, కేటీఆర్‌కు పీసీసీ, కవితకు రాజ్యసభ సీటు ఖాయమన్నారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. "పొత్తు పెట్టుకొని పదువులు పంచుకున్న చరిత్ర కాంగ్రెస్, భారాసది. కవిత బెయిల్‌కు.. భాజపాకి ఏం సంబంధం? భారాసను విలీనం చేస్తే బెయిల్ వస్తుందనడం మూర్ఖత్వం. కవిత బెయిల్ విషయంలో కావాలనే భాజపాపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయట్లేదు?"అని బండి సంజయ్ ప్రశ్నించారు. భాజపాలో భారాస విలీనంపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై భాజపా నేత, ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. అదంతా నిజం కాదని, ఊహాజనితమని అన్నారు. అది కాంగ్రెస్ విషప్రచారమని మండిపడ్డారు. అది జరగదని, భాజపాలో అలాంటి చర్చ ప్రస్తావనే లేదని తెలిపారు. రుణమాఫీ పూర్తిగా జరిగిందన్న ప్రభుత్వం ప్రకటన బోగస్ అన్నారు. రుణమాఫీ రూ. 72వేల కోట్లు ఉండగా.. విధివిధానాల పేరుతో రూ.34వేల కోట్లకు కుదించారని ఆరోపించారు. హైడ్రా పేరుతో జరుగుతోన్న హైడ్రామాను ఆపాలని, అక్రమ కట్టడాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నామని చెప్పుకొంటున్న ప్రభుత్వం.. చిత్తశుద్ధి ఉంటే నిర్మాణాలు జరగకుండా చూడాలని అన్నారు.

## వ్యాసకర్తలకు వినతి

**రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై వ్యాసాలు పంపేవారు మీ వ్యాసాలను వీలైనత క్లుప్తంగా, వివరణాత్మకంగా, 350-400 ల పదాలకు పరిమితం అయి ఉండేలా చూడండి. పెద్ద వ్యాసాలను పరిశీలించనడం సాధ్యం కాకపోవచ్చని గ్రహించగలరు. వర్డ్ డాక్యుమెంట్, లేదా ఓపెన్ ఫైల్ లో, ఈ మెయిల్ కు మాత్రమే పంపగలరు.**

mantalukathalu@gmail.com

-ఎడిటర్

### రాహుల్ పౌరసత్వంపై ఢిల్లీ హైకోర్టుకు సుబ్రహ్మణ్య స్వామి

**- రద్దు చేసేలా కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థన**

ఢిల్లీ (ప్రజామంటలు):కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పౌరసత్వం విషయంలో భాజపా సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని ఆయన పౌరసత్వాన్ని రద్దు చేసేలా కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఇదే విషయమై తాను గతంలో చేసిన ఫిర్యాదు స్థితిని తెలియజేసేలా హోంశాఖకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. సుబ్రహ్మణ్య స్వామి తరఫున అడ్వొకేట్ సత్యా సబర్వాల్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. వచ్చే వారం ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం ఉంది.లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ బ్రిటిష్ పౌరుడని సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా ఆరోపిస్తున్నారు. యూకేలో రిజిస్టరైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని చెబుతున్నారు. ఆ కంపెనీ వార్షిక నివేదికలో తనను తాను బ్రిటిష్ పౌరుడిగా గాంధీ పేర్కొన్నట్లు సుబ్రహ్మణ్య స్వామి తెలిపారు. ఇదే విషయమై 2019లో కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు ఆయన లేఖ రాశారు. వేరే దేశంలో పౌరుడిగా ఉన్న వ్యక్తి దేశ పౌరసత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకోవాల్సి ఉంటుందని తన లేఖలో ప్రస్తావించారు.

## ఎల్ఆర్ఎస్‌కు విధివిధానాలు ఖరారు

**- 2020 ఆగస్టు 26 కంటే ముందు రిజిష్టర్ చేసిన లేఅవుట్లకు మాత్రమే వర్తింపు**

**- 2020 అక్టోబరు 15వ తేదీలోపు స్వీకరించిన దరఖాస్తులనూ పరిగణలోకి..**

**- నియమనిబంధనలు ఖరారు చేసిన ప్రభుత్వం**

హైదరాబాద్ (ప్రజామంటలు): 2020లో జారీ చేసిన జీవో 131, జీవో 135 ప్రకారం రాష్ట్రంలో అక్రమ లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం నియమ నిబంధనలు జారీ చేసింది. 2020 ఆగస్టు 26 కంటే ముందు రిజిస్ట్రర్ చేసిన లేఅవుట్లకు మాత్రమే ఎల్ఆర్ఎస్ వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 2020 అక్టోబరు 15వ తేదీలోపు స్వీకరించిన దరఖాస్తులనూ పరిగణనలోకి తీసుకుంటామని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. నియమ నిబంధనలు 2020లో విడుదల చేసినప్పటికీ ఈ ఏడాది జనవరిలో దరఖాస్తుల పరిశీలన మొదలైందని తెలిపారు. ఇప్పటి వరకు 4,28,832 దరఖాస్తులు ప్రాసెస్ చేసినట్లు చెప్పారు.ఎల్ఆర్ఎస్‌కు 60,213 దరఖాస్తులు ఆమోదం పొందగా.. రూ.96.60 కోట్లు వసూలైనట్లు వివరించారు. దాదాపు 75శాతం దరఖాస్తులకు సంబంధించి పూర్తి వివరాలు సమర్పించ లేదన్నారు. "తగిన డాక్యుమెంట్లు లేవని దరఖాస్తుదారులకు ఇప్పటికే తెలియజేశాం. వాటిని అప్‌లోడ్ చేయడం కుదరకపోగా.. సకాలంలో ప్రాసెస్ చేయలేకపోయాం. డాక్యుమెంట్లు అందజేసేందుకు దరఖాస్తుదారులకు అవకాశం కల్పించాం. సేల్ డీడ్, ఈసీ, మార్కెట్ విలువ సర్టిఫికెట్, లౌఅవుట్ కాపీలను అప్‌లోడ్ చేయవచ్చు" అని పురపాలకశాఖ ప్రాధాన కార్యదర్శి వెల్లడించారు. దరఖాస్తుదారులు తమ మొబైల్ నంబర్, చిరునామా ఇతర వివరాలను మొబైల్ నెంబర్ ఓటీపీ ఉపయోగించుకుని సవరించుకోవచ్చన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, నగరాభివృద్ధి సంస్థలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు సందేహాలుంటే హెల్ప్‌డెస్కులను సందర్శించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.



## ఇస్రో మరో ఘనత

### ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం

శ్రీహరికోట (ప్రజామంటలు): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ.. ఇస్రో మరో ఘనత సాధించింది. శ్రీహరికోట షార్ నుంచి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇవాళ ఉదయం సరిగ్గా 9 గంటల 17 నిమిషాలకునిప్పులు చిమ్ముతూ అంతరిక్షంలోకి వెళ్లింది. 17 నిమిషాల పాటు సాగిన ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కాగా.. 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు ఇస్రో ఛైర్మన్ ప్రకటించారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులను పర్యవేక్షణ టార్గెట్ గా సైంటిస్టులు ఈ మిషన్ ను ప్రవేశపెట్టారు.ఈ ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కిలోమీటర్ల ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. ఇక ఈ శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. అవి ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ , పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లు.. ఇవి భూమికి సంబంధించిన చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. అలాగే ఇవి తీసిన పిక్స్ ని పరిశీలించి వాతావరణం పరిస్థితులు, విపత్తులపై అధ్యయనం నిర్వహిస్తారు. ఈ ఉపగ్రహం ఏడాది పాటు సేవలను అందజేయనుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో తెలిపింది. అంతేకాదు, ఇది %ూూం% ప్రాజెక్ట్‌కు అవకాశాలను తీసుకొస్తుందని, సరికొత్త మిషన్లకు శ్రీకారం చుడుతుందని ఇస్రో చెబుతోంది. పీఎస్ఎల్వీ ప్రయోగాలకు ఎక్కు సమయం, ఖర్చు కూడా అధికమే. కానీ, ఎస్ఎస్ఎల్వీ చాలా ప్రత్యేకమైనది. తక్కువ ఖర్చు, సమయం, పరిమిత మానవవనరుల సాయంతో కేవలం 72 గంటల వ్యవధిలో ప్రయోగానికి సిద్ధం చేయవచ్చు. ఇది ఇస్రో వాణిజ్య ప్రయోగాలను మరింత రెట్టింపు చేయగలదని భావిస్తున్నారు. దీనివల్ల ప్రపంచ అంతరిక్ష వాణిజ్యంలో ఇండియా వాటా పెరుగుదలకు తోడ్పడు తుంది. కాగా, 2022లో తొలిసారిగా నిర్వహించిన ఎస్ఎస్ఎల్వీ ప్రయోగం విఫలమైంది. ఈ నేపథ్యంలో ఈ సమస్యల తెలుసుకొని 2023లో మరో ప్రయోగం నిర్వహించి సక్సెస్ అయింది.

కేటీఆర్ శుభాకాంక్షలు

శ్రీహరికోటలోని షార్ నుంచి ఈ వాహన నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. మొత్తం 17 నిమిషాల పాటు ఈ ప్రయోగం సాగింది. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపై ఇది పర్యవేక్షించనుంది. ఇస్రోకు చెందిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఈవోఎస్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్(ఈవోఐఆర్) పేలోడ్ మిడ్ -వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లో చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో పేర్కొంది. ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతమైంది. ఈ నేపథ్యంలో ఇస్రో బృందానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

## దేశ సమస్యలపై చిత్తశుద్ది ఏదీ !

--------------------

విప్లవాత్మక జిఎస్టీపై పునరాలోచన ఏదీ ?

ఈ భారాలపై ఎక్కడ మొర పెట్టుకోవాలి

ఇన్సూరెన్స్‌లపై జిఎస్టీ విధించడం ఎంతకాలం

మధ్యతరగతి ప్రజలకు భారంగా సొంతింటి కల

న్యూఢిల్లీ,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): భారత్ లాంటి దేశాల్లో పన్నులు సరళీకృతంగా ఉండాలి. ఒకే పన్ను విధానం అంటూ జిఎస్టీని తీసుకుని వచ్చినా పన్నుల భారాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్చించడం లేదు. ప్రతి

పనికి జిఎస్టీని విధించడం దారుణం కాక మరోటి కాదు. హెల్త్ ఇన్సూరెన్స్, లైఫ్ ఇన్సూరెన్స్, బీమా మొత్తాలపై జిఎస్టీ విధించడం దారుణం కాక మరోటి కాదు. దీనిపై ఇటీవల పార్లమెంటులో ప్రస్తావనకు వచ్చినా ఆర్థికమంత్రి చెప్పిన సమాధానం ప్రజలను అవమానించేదిగా ఉంది. దీనిని ప్రస్తావించిన కేంద్రమంత్రి నితిని గడ్కరీని కూడా నిర్మలా సీతరామన్ అవమానించారు. ఒక్కరు ప్రస్తావించిన అంశాన్ని 200మంది పట్టుకుని సాగదీసారని తన తలబిరుసు సమాధానంతో చెప్పారు. పెట్రో ధరలపై జిఎస్టీ విధించడం లేదు. గ్యాస్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెంచేశారు. ప్రజలు కడుతున్న పన్నులతో పాలకులు రాజ్యాలు ఏలుతున్నారు. తమ సుఖాలకు ఖర్చు చేస్తున్నారు. పథకాల పేరుతో వంచన చేస్తున్నారు. నిజానికి జీఎస్టీని 18 నుంచి 5 శాతానికి పరిమితం చేయాలి. పన్నుల పేరుతో ఎలా బాదుతున్నారో చర్చించాలి. ఇల్లు కొనాలంటే రకరకాలు పన్నుల రూపంలో బాదేస్తున్నారు. రిజిస్ట్రేషన్లకు రాష్ట్రాలు లక్షల్లో వసూలు చేస్తున్నారు. మధ్య తరగతి ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. ఇలా రకరకాల పన్నులపై చర్చించాలి. అవసరమైతే పార్లమెంటులో ప్రత్యేకంగా చర్చించే ధైర్యం చేయాలి. బ్యాంకుల రుణ వితరణలో

లక్ష కోట్ల రూపాయల తరుగుదల కనిపించిందని గతేడాది రిజర్వుబ్యాంకు వెల్లడించడం గమనిస్తే, గిరాకీ మందగించడం వల్లనే కొత్త పరిశ్రమలు, వ్యాపారాలను పెట్టడానికి రుణాలు తీసుకునేవారు కరవవుతు న్నారని స్పష్టమవుతుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తరచూ మాంద్యానికి గురవుతూనే ఉంటుంది. అది సహజ పరిణామం కూడా. ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలు ఒక సరళ సూత్రాన్ని పాటించి విజయం సాధించాయి. భారత్ కూడా అలాంటి ఉద్దీపన విధానాన్ని చేపట్టాలి. కొన్ని రంగాలు తమ సామర్థ్యం మేరకు ఉత్పత్తి సాగించలేక పోయాయి. ప్రభుత్వం తన వ్యయాన్ని పెంచితే ఆర్థిక వ్యవస్థలోకి ధన ప్రవాహం, దానితోపాటే గిరాకీ పెరిగి, పరిశ్రమలు తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత ఎక్కువగా వినియోగించుకుంటాయి. దీనికి ఉద్దీపనలు ఇవ్వాలే తప్ప కొందరు కార్పొరేట్లకు రుణాలను మాఫీచేయడం, ఎగవేతదారుల రుణాలను మాఫీ చేయడం దేశ అభివృద్ది కాదు. అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబడే భాగ్యం కలిగిందని సంతోషపడుతున్న వేళ రూపాయితో పోల్చుకుంటే మనం ఎప్పటికీ బలహీనంగానే ఉంటున్నాం. బలహీన దేశాలైన సూడాన్ లాంటి దేశాల్లో మాత్రమే మనం బలవంతులం. 78ఏళ్ల స్వాతంత్య్ర దినోత్సవాలు జరుపుకుంటున్న వేళ వెనక్కి తిరిగి చూస్తే మన ఆర్థిక ప్రగతి బలపడిందా లేక బలహీన పడిందా అన్నది రూపాయిని అడిగితే చెబుతుంది. ప్రధానంగా మనం రూపాయిని డాలర్‌తో పోలిస్తేనే మన బలం గురించి తెలుస్తుంది. డాలర్ మనకు అందనంతగా ఎదిగి పోతోంది. ఇది డాలర్ బలమో లేక మన రూపాయి బలహీనతతో కానీ పాలకులు మాత్రం ఘనంగా అభివృద్ది గురించి ఢంకా బజాయిస్తున్నారు. అంతెందుకు నోట్ల రద్దు జరగక ముందు ఉన్న 500 రూపాయల విలువ ఇప్పుడు పది వంద నోటుకు లేదంటే నమ్మగలమా? కానీ నమ్మాలి. ఆనాటి 500 నోటు ఇవాల్టి వంద నోటు ఒకటే అన్న సంగతి బజారులో అడుగుపెడితే సామాన్యుడే చెబుతాడు. ప్రతి భారతీయుడికి ఇల్లు, విద్యుత్తు, గ్యాస్, నీరు, మరుగుదొడ్డి, నైపుణ్యాభి వృద్ధి, వైద్యం, బీమా వంటి సౌకర్యాలు అందాలి. దేశాన్ని ముందుకు తీసుకెళ్తామని చెప్పడం కాదు చేసి చూపాలి. అప్పుడే దేశం పురోగమిస్తుంది. అందుకు క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సమాచారం సేకరించాలి.

-----------------------

మొక్కలు నాటి స్ఫూర్తిని నింపండి

అదే భవిష్యత్ బ్యాంక్ బ్యాలెన్స్

నిజామాబాద్,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నందున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే మానవ మనుగడ కొనసాగుతుందని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇప్పటికే నాటిన వారు వాటిని సంరక్షించాలని, కొత్తగా నాటనివారు నాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది మన పిల్లలకు అందించే బ్యాంక్ బ్యాలెన్స్ లాంటిదని గుర్తుంచు కోవాలన్నారు. పారిశుద్యం మనందరి బాధ్యత అని, ప్రజలు స్వచ్ఛతను పాటించాలని అన్నారు. అంటువ్యాధులు దూరంగా ఉండాలంటే ఇది తప్పదని అన్నారు. ప్రజలందరూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా తమ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని అన్నారు. ఇంటి వద్ద పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మొక్కలు నాటి పర్యవరణాన్ని పరిరక్షించుకొని ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. గ్లోబల్ వార్మింగ్‌తో దేశ రాజధాని ఢిల్లీలో నివసిస్తున్న ప్రజలు నెలల తరబడి బయటకు వెళ్లని పరిస్థితులు నెలకొంటాయని రాబోయే కాలంలో రాష్ట్ర ప్రజలకు కూడా అదే పరిస్థితి రావద్దనే ఉద్దేశంతో మనమంతా బాధ్యతగా మెలగాలని అన్నారు. అటవీ సంపదను పెంపొందించడంలో భాగంగా పచ్చదనాన్ని పెంపొందించాలనే లక్ష్యంలో ప్రజలు

భాగస్వామ్యం కావాలన్నారు. అడవులను నరకడం వల్లనే ఇవాళ అనేక అనర్థాలు వచ్చాయని అన్నారు. ఖాళీ స్థలాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటాలని పోచారం పిలుపునిచ్చారు. అవసరమైనన్ని మొక్కలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని ఒక వేళ కొరత ఏర్పడితే ప్రత్యేక నిధులను కేటాయించి మొక్కలను కొనుగోలు చేసి సరఫరా చేస్తామన్నారు. అధికంగా మొక్కలు నాటి పర్యావరణంలో తెలంగాణను అగ్రస్థానంలో నిలపాలన్నారు. వంద శాతం మొక్కలను నాటి త్వరగా జిల్లాను మొదటి స్థానంలోకి తీసుకురావాలన్నారు. మహనీయుల పేరిట మొక్కలు నాటించాలన్నారు. పుట్టిన రోజు, పెళ్లి రోజులు, స్మారక దినోత్సవాలు, జయంతులు, వర్ధంతులు, మహనీయుల పేర్లతో మొక్కలు నాటితే విద్యార్థుల జ్ఞాపకశక్తి పెరుగుతుందని అన్నారు. అధికారులు బాధ్యతగా పని చేస్తేనే అది విజయవంతం అవుతుందన్నారు.

----------------------

చతుర్విధ ఫల పురుషార్థాలు ( చింతన )

తిరుమల,ఆగస్ట్16(ఆర్ఎన్ఎ): చతుర్విధ ఫల పురుషార్థాల గురించి మన సనాతన ధర్మం వివరించింది. ధర్మంగా అర్థం (ధనం) సంపాదించి, ధర్మంగానే కోరికలను తీర్చుకుంటూ

## రూపాయికి శస్త్ర చికిత్స చేసేదెలా

**దిగుమతుల భారం తగ్గిస్తేనే ఫలితం - రూపాయి బలహీనంతో భారంగా విదేశీ విద్య**

ముంబై,ఆగస్టు16 (ప్రజామంటలు): రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం 2014 ఆగస్టు 14న డాలర్‌కు 61.05 పైసలు. ఈ పదేళ్లలో అది ఇప్పుడు రూ.83 నుంచి 84 మధ్యకి చేరుకుంది. ఇదొక్కటి చాలు మనమెంతగా ఆర్థికంగా చితికి పోయామో చెప్పడానికి. రూపాయి బలపడిందంటే మన ఎగుమతులు పెరిగాయని అర్థం చేసుకోవచ్చు. దీనివల్ల మన విదేశీ మారక నిల్వలు హరించుకు పోతున్నాయి. ఇదంతా కేవలం దిగుమతుల ప్రభావం అనడంలో ఎలాంటి సందేహం లేదు. మోడీ సాధించిన ఆర్థిక ప్రగతి ఎలా ఉన్నా రూపాయిని మాత్రం పట్టుకోలేకపోతున్నారు. నిజంగా రూపాయికి శస్త్రచికిత్స చేసే కార్యాక్రమాలు కానరావడం లేదు. మనవాళ్లను అమెరికా పంపించాలంటేనే భయం వెన్నాడుతోంది. చదువుకునేందుకు వెళ్లే పిల్లలకు రూపాయలను బస్తాల్లో పంపినా అక్కడ పిడికెడు డాలర్లు రావడం లేదని వాపోతున్నారు. 78 ఏళ్ల స్వాతంత్ర్య చరిత్రలో ఎన్నడూ లేనంత కనిష్ట స్థాయికి దిగజారిపోయి రూపాయి విలపిస్తుండగా, నిత్యావ సరాల ధరలు పెరిగి, ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న తీరు ఎక్కడా ప్రధాని మోడీ ప్రసంగంలో కానరావడం లేదు. 1947లో రూపాయి విలువ డాలర్‌తో సమానం. అంటే ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతావనిలో మనం బాగా అభివృద్ది సాధించామని ఈ రకంగా పోల్చుకోవాలేమో. డాలర్‌తో రూపాయి మారకం దారుణంగా మారింది. అమెరికా, టర్కీల మధ్య తలెత్తిన విభేదాల నేపథ్యంలో టర్కీ కరెన్సీ అయిన లిరా ఒడిదుడుకుల కు గురికావడంతోనే ఇంతటి పెను మార్పులని అప్పట్లో ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్ జైట్లీ సెలవిచ్చారు. అంటే ప్రపంచంలో ఏ దేశంలో ఏ ఉపద్రవం వచ్చినా మన రూపాయి తట్టుకుని నిలబడేంత బలంగా లేదు. ఇంతటి బలహీనమైన రూపాయి ఎప్పుడు బలపడుతుందా అన్నదే అనుమానం. సరళీకరణ, ప్రపంచీకరణ విధానాలు వచ్చాక ద్రవ్యమారక రేట్లతో ప్రజా జీవనం తీవ్రంగా ప్రభావితమవుతోంది.

ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలకమైన చమురు ధరలకు నిర్ణయాత్మకమవుతోంది. రూపాయి మారకం విలువ పడిపోతోందని 2014 ఎన్నికలకు ముందు మోడీ కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శిస్తూ వచ్చారు. ఇప్పుడు మోడీ వికసిత భారత్ ప్రకటించారు. అయితే రూపాయికి శస్త్రచికిత్స చేయకుండా దీనిని సాధించడం దుస్సాధ్యం. ఇది సాధిస్తే ప్రజలు ఎవరికి వారు ఆర్థికంగా ఎదగలరు. ఎవరి ఆరోగ్యం వారు చూసుకోగలరు. దివంగత ప్రధాని పివి నరసింహారావు మాత్రమే ఇలాంటి దార్శనికతను ప్రదర్శించారు. ఆయన తీసుకున్న సాహసోపేత సంస్కరణలే ఇప్పటికీ మనకు రక్షగా నిలిచాయి. ప్రధాని మోడీ ఇప్పుడు ఈ దిశగా దృష్టి సారించాలి.

కఠిన పరిశ్రమ చేయాలి. పివి-మన్మోహన్ ద్వయం తెచ్చిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంకు ఆదేశిత ఆర్థిక విధానాలనే వాజ్‌పేయ్ ప్రభుత్వం అమలు చేసింది. అలాగే మన్మోహన్ సర్కారు బాటలోనే మోడీ ప్రభుత్వం నడుస్తోంది. కాబట్టి ఆ పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం రాజకీయ ప్రయోజనాల కోసమే తప్ప నిజంగా మాత్రం కాదు. రిజర్వు బ్యాంకు రంగంలోకి దిగి రూపాయిని నిలబెట్టాల్సిఉందని చాలామంది సూచిస్తున్నారు. 80శాతం చమురు ఎలాగూ దిగుమతి చేసుకొనేదే కనుక, క్రూడాయిల్ ధర పెరిగి, దేశీయ మార్కెట్‌లో పెట్రో ఉత్పత్తుల రేట్లు మరింత హెచ్చి నిత్యావసర, వినియోగ వస్తువులు ఖరీదు కాక తప్పదు. ఉక్రెయిన్ యుద్ధంతో చమురు లభ్యత మరింత తగ్గి కొత్త కష్టాలు తెచ్చిపెట్టిందన్న ఆందోళనా ఉంది. ద్రవ్యోల్బణం అదుపు చేయడానికి ఆర్‌బిఐ కష్టాలు పడుతున్న తరుణంలోనే రూపాయి మరింతగా కృశించి పోతున్నది. రూపాయిని కాపాడటానికి రిజర్వుబ్యాంకు వద్ద అనేక మార్గాలు ఉండివుంటాయని, తగిన సమయంలో నిర్ణయాలు చేస్తుందని ఆర్థిక నిపుణులు హామీ ఇస్తున్నప్పటికీ, ఈ దుస్థితి ఎంతకాలం కొనసాగుతుందన్నది అర్థంకాని ప్రశ్న. రిజర్వుబ్యాంకు చర్యలు సామాన్యుడికి ఉపశమనం ఇవ్వలేని కాలం కూడా దాపురించవచ్చు. రూపాయి బలహీనతలను గుర్తించి తగు శస్త్ర చికిత్సలకు దిగాలి. లేకుంటే ఆర్థిక ద్రవ్యోల్బణం,ధరల స్వారీ పెరగగలదు. పెద్దనోట్ల రద్దు వంటిచర్యల కారణంగానే ఆర్థిక సంక్షోభం ఉత్పన్న మైందన్న వాదన ఇప్పటికీ ఉంది. ఎందుకంటే ఆనాటి నుంచి నేటి వరకు ఆర్థికరంగం తిరోమనంలోనే ఉంది. తన అధికారాన్ని దుర్వినియోగ పరుస్తూ మోదీ ప్రభుత్వం రిజర్వుబ్యాంకును నోరులేని దానిగా మార్చి వేసిందని విపక్షాలు అంటున్నాయి. ఆర్థిక రంగంలో కొత్త ఉత్పాతాలను తట్టుకొని నిలబడగల స్థితిలో ప్రజలు లేరు. ద్రవ్యోల్బణం అదుపు తప్పితే మరిన్ని కష్టాలు తప్పవు. బ్యాంకు వడ్డీరేట్లు పెరగడం, రుణాలమీద ప్రభావం వంటి సమస్యలు కూడా అనేకం. రూపాయి పతనమవుతున్నందున పెట్టుబడిదారులు డాలర్ సురక్షిత మైనదిగా భావించడంతో విదేశీ మారకద్రవ్య నిల్వలు కూడా తరిగి పోతున్నాయి. డాలర్ విలువ కారణంగా వాణిజ్యలోటు హెచ్చుతూ ఐదేళ్ళ గరిష్టానికి చేరింది. రూపాయి విలువ తగ్గుదలతో ఎగుమతులకు మేలు జరగవచ్చని కొందరంటున్నారు.

అయితే ఇప్పటికే అమెరికా, ఐరోపా మార్కెట్లలో విధించిన నిబంధనలవల్ల వాటికి ముప్పు ఏర్పడిన వాస్తవాన్ని విస్మరించరాదు. అంతేగాక దిగుమతుల భారం వల్ల ఆర్థిక వ్యవస్థకు కలిగే నష్టాన్ని గుర్తించాలి. డాలర్లు మన దేశం నుంచి తరలి పోకుండా పరిమితం చేయడానికి విలాస వస్తువుల విచ్చలవిడి దిగుమతులపై ఆంక్షలు విధించడం అవసరం అన్న భావనా ఉంది. దేశ ప్రజల కొనుగోలు శక్తిని పెంచే ఆర్థిక విధానాల వైపు ఇప్పటికైనా మళ్లాల్సి ఉంది.భారతీయ రిజర్వుబ్యాంకు జోక్యం పూర్తిస్థాయిలో లేనందునే రూపాయి ఇంతగా ఉన్నదని కొందరి వాదన. రూపాయి పతనం ఐటీ, ఎగుమతులు ఇత్యాది రంగాలకు మేలుచేస్తుందని అంటున్నారు కానీ, సామాన్యుడిపై ధరాఘాతం తప్పడం లేదు. దిగుమతి చేసుకొనే ఉత్పత్తుల ధరలు పెరిగిపోతున్నాయి. ఎగుమతులు, దిగుమతులను విశ్లేషించాలి. తాము తీసుకుంటున్న నిర్ణయాలు ఫలితం ఇవ్వడం లేదని గుర్తించి అందుకు కారణాలు విశ్లేషించాలి. చమురు దిగుమతులే మన కొంప ముంచుతు న్నాయని ఆర్థికవేత్తలతో సహా ప్రభుత్వాలు కూడా అంటున్నాయి. విపరీతంగా పెరిగిన చమురు ధరల కారణంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలు కరిగి పోతున్నాయి. అంతేగాకుండా రూపాయి మారకవిలువ దిగజారిపోతోందని అంటున్నారు.

## కోరుట్ల దుర్గా దేవాలయంలో వరలక్ష్మి వ్రతం



**కోరుట్ల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** పవిత్రమైన శ్రావణ మాసమును పురస్కరించుకొని శుక్రవారం రోజున దుర్గా దేవాలయం (కాలేజ్ గ్రౌండ్ )లో సామూహిక వరలక్ష్మి వ్రతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ పెండెం గణేష్, పట్టణ పురోహితులు పాలెపు రాముశర్మ, కృష్ణ శర్మ, శుక్లా జీ, సంఘ సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ న్ కలిసిన డి.ఐ.ఒ.



**జగిత్యాల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** జిల్లా ఇంటర్మీడియట్ అధికారిగా నూతనంగా నియామకం అయిన వెంకటేశ్వర్లు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, లెక్చరర్ విజయ్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ చెక్కులు అందించిన మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్



**వేలేరు ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో గుండ్లసాగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి 60 వేల రూపాయల చెక్కును మాజీ ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి అందించారు. మల్లికుదుర్ల గ్రామానికి చెందిన రాచకొండ నరసయ్య 44,000 సీఎంఆర్ చెక్కును మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొజ్జ రవీందర్ యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జూనియర్ లైన్ మేన్ నుండి అసిస్టెంట్ లైన్ మేన్ గా పదోన్నతి



**మల్లాపూర్ ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం విద్యుత్ శాఖ లో పలువురికి జూనియర్ లైన్ మేన్ నుండి అసిస్టెంట్ లైన్ మేన్ గా పదోన్నతులు పొందారు. వీరిలో విష్ణు మొగిలిపేట్, క్రాంతి ఓబులా పూర్, రంజిత్ మల్లాపూర్, రాజేష్, న్యూ దామరాజు పల్లి, వినోద్ వేంపల్లి, ఇసాక్ గొర్రెపల్లి తదితరులను బంధువులు, స్నేహితులు, అధికారులు అభినందించారు.

## 2 లక్షల రూపాయల రుణమాఫీ సుందరగిరిలో రైతులు, కాంగ్రెస్ నాయకుల సంబరాలు

# సీఎం రేవంత్ రెడ్డి,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం

**చిగురుమామిడి ఆగస్ట్ 16 (ప్రజమంటలు) :** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర రోడ్డు సహా రవాణా శాఖ మాత్యులు బిసి సంక్షేమ శాఖమాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ పేరు మీద చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన శాఖ అధ్యక్షులు మహిళా శాఖ అధ్యక్షులు మరియు అన్ని విభాగాల అధ్యక్షులు ముఖ్య కార్యకర్తలు అందరూ పాల్గొని పూజలు చేయడం జరిగింది. అనంతరం గుడి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నినాదాలతో భారీ ర్యాలీగా వెళ్లారా వెళ్లడం జరిగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, ఆ తర్వాత హుస్నాబాద్ శాసనసభ్యులు మరియు రవాణా సంక్షేమ శాఖ & బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మండల నాయకులు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చిగురుమామిడి ఇన్చార్జి ఎస్ఎల్ గౌడ్ హాజరై ఆయన మాట్లాడుతూ.... ఆనాడు రాహుల్ గాంధీ 2022 మే 6న వరంగల్ లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ లో భాగంగా రైతుల పంట రుణాలను మాఫీ చేయడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. ఆనాడు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చినట్టు రేవంత్ రెడ్డి రూ. 2 లక్షల పంట రుణాలన్నింటినీ ఒకే దఫా మాఫీ చేసి, రైతులకు విముక్తి కలిగిస్తామని.. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ అంటే రైతుల పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటేనే కర్షక రాజ్యం పేద బడుగు బలహీన వర్గాల పాటే కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే ఆ మాటకు కట్టుబడి ఉంటుంది. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధికార ప్రతినిధి ఐ రెడ్డి సత్యనారాయణ జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు ఓరుగట్టి భారతిదేవి మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్, మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి యాదగిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి బోయిని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అందే మేకల పరశురాం , నరేష్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బోయిని వేణుగోపాల్, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టుపల్లి ఆదర్శ్ మండల సీనియర్ నాయకుడు పూల లచ్చిరెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు గొట్టే రఘుబాబు జిల్లాల రమేష్ సంతోష్ అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి పూదరి వేణు గాదపాక సునీల్ శివకుమార్ సంపత్ రెడ్డి మల్లారెడ్డి కుష్బుద్దీన్ సంపతి ఎలగందుల లక్ష్మణ్ అందరూ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీముఖి రమేష్ పిల్లి కొమురయ్య వంగర మల్లేశం వడియాల సంతోష్ రెడ్డి జగన్ బిక్షపతి శివకుమార్ కిషన్ బట్టు శీను సందీప్ రెడ్డి సతీష్ శీను ఐలయ్య వెంకటేష్



రైతులు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యులు పేద ప్రజలకు అందుబాటులో ఉండాలి





**జనగామ ఆగస్ట్ 16 (ప్రజామంటలు) :** వైద్యులు పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ బచ్చన్నపేట మండలంలో పర్యటించి మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సంబంధిత వైద్య అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో డాక్టర్లు మానస, సృజన, ప్రసన్న కృష్ణ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని బచ్చన్నపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్స్ పర్యవేక్షకులు శ్రీనివాస్ ను ఆదేశించారు. అనంతరం మండలంలోని నారాయణపూర్ ను సందర్శించి డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న రోగిని పరామర్శించారు. అధైర్యపడరాదని తప్పనిసరిగా వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఫీవర్ సర్వేపై వివరాలు అడిగి తెలుసుకుంటూ వైద్యం కొరకు ప్రైవేట్ హాస్పటల్స్ కు వెళ్లిన వారి పాజిటివ్ రోగుల వివరాల ను తెప్పించుకుని పిహెచ్సి కి గాని, సబ్ సెంటర్ల కానీ అందజేయాలన్నారు. హాస్పిటల్ పరిసరాలు పరిశీలిస్తూ పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని, ఎప్పటికప్పుడు పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తూ అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అదే మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారులతో కలిసి సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పాఠశాల గదిలో ఫ్యాన్లను పరిశీలిస్తూ రెండు ఫ్యాన్లు ఉండడంతో అదనంగా మరో రెండు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మండల నోడల్ అధికారులు వసతి గృహాలను నిరంతరం పరిశీలించాలని అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలిస్తూ అవసరమైన వారికి వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పర్యవేక్షకులు శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, డి జి సి ఓ గౌసియా బేగం, మండల నోడల్ అధికారి వెంకటరెడ్డి, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# రవాణా భారం తగ్గించేందుకే ఉచిత ప్రయాణం

## మహిళలపై బీఅర్ఎస్ వివక్ష మానుకోవాలి.

### జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి

**జగిత్యాల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశ్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటి స్పందన చూసి జీర్ణించుకోలేని బీఆరెస్ పార్టీ విమర్శలకి దిగడం దురదృష్టకరం అని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశం లో విజయలక్ష్మి మాట్లాడుతూ ఆడవాళ్లు అంటే బీఆరెస్ పార్టీకి ఏ మాత్రం గౌరవం లేదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయని అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలు బ్రేక్ డ్యాన్స్ లు, రికార్డింగ్ డ్యాన్స్ లు చేసుకోవచ్చని మాట్లాడ్డం మహిళల పట్ల అయనకున్న గౌరవం, సంస్కారం కు నిదర్శనం అన్నారు. పబ్ లు,క్లబ్‌లు,బ్రేక్‌డ్యాన్స్ లు రాష్ట్ర రాజధానిలో ప్రోత్సాహించిన చరిత గత తెలంగాణ పాలకులకే ఉందని, అదే అందరు పాటిస్తారని భావించడం సరికాదన్నారు. మహిళలకు ప్రయాణం భారం కాకూడదనే ఉద్దేశ్యంతోనే ఉచిత రవాణా పథకం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు ఉపయోగపడే పథకాలు బీఆరెస్ కు నచ్చవా లేక మింగుడు పడడం లేదా అర్థం కావడం లేదన్నారు. ఎక్కడో మూలన సమయం వృధా చేయకుండా ఏవో తమకు తోచిన పనులు చేసుకుంటే తప్పేంటి అని విజయలక్ష్మి ప్రశ్నించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసే మహిళలను బ్రేక్ డ్యాన్స్ లు చేసుకోవచ్చని మాట్లాడి, యావత్ మహిళా లోకాన్ని అవమానించిన కేటీఆర్ వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా మహిళలను



కించపరిచేలా చేసినా వ్యాఖ్యలను కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్ లు సుమోటో గా తీసుకోని కేసు నమోదు చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం నచ్చకపోతే పథకం పై విమర్శలు చేయాలి తప్ప అందులో ప్రయాణించే మహిళా ప్రయాణికులపై విమర్శలు చేయడం తగదని, ఈ వైఖరి మానుకోవాలని హితవు పలికారు.


## వాహనాలు తనిఖీ చేసిన ఎల్కతుర్తి ఎస్.ఐ. రాజుకుమార్



**ఎల్కతుర్తి ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కుడలి వద్ద వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై గోదారి రాజుకుమార్ మద్యం సేవించి వాహనాలు నడపకూడదని ప్రతి ఒక్క వాహనాదారుడు వాహనాల పేపర్లు ఇన్సూరెన్స్ టాక్సీ పొల్యూషన్ అన్ని సరిగ్గా ఉంచుకోవాలని సూచించారు. అలాగే చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని ఇచ్చినచో ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన ఇచ్చిన వారే బాధ్యులు అవుతారని తెలిపారు ఆటో డ్రైవర్లకు కూడా తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, బక్కయ్య, విటల్ రావు, కుమారస్వామి, కృష్ణమోహన్, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి




**కోరుట్ల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి కోరారు. శుక్రవారం వార్డులో పలు ఖాళీ స్థలాలలో పెరిగిన మొక్కలను, చెట్లను మున్సిపల్ సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... వర్షాకాలం ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంటే ఎలాంటి వ్యాధులు రావన్నారు. నీరు నిలువ లేకుండా చూడాలని, ఎలాంటి సమస్య ఉన్న దృష్టికి తీసుకురావాలని కోరారు. మున్సిపల్ జవాన్ పేట విష్ణువర్ధన్, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కేటీఆర్ మహిళలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
## ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు



**జమ్మికుంట ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.... తెలంగాణ ఆడపడుచులు పౌరుషానికి నిదర్శనమైన మాతృమూర్తులను, ఆదర్శమూర్తులను పట్టుకొని బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్సులు చేసుకోండి అని ప్రభుత్వం మహాలక్ష్మి స్కీం లో భాగంగా ఫ్రీ బస్సులలో బ్రేక్ డాన్సులు రికార్డ్ డాన్స్ చేసుకోండి అని అనడం సభ్య సమాజం తలదించుకునేలా కేటీఆర్ మాట్లాడారు. తెలంగాణలోని ఆడపడుచులు అందరూ దీనికి నిరసనగా టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులను నాయకులను కేటీఆర్ ని ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. విదేశాలకు వెళ్లి బ్రేక్ డాన్స్ లు రికార్డింగ్స్ చేసిన ఘనత కేటీఆర్ ది. కేటీఆర్ ట్విట్టర్ పిట్ట ట్విట్టర్లో క్షమాపణలు చెప్పడం కాదు. బహిరంగంగా మహిళలకు క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. అలా చెప్పకపోతే తెలంగాణ మహిళల చేతుల్లో కేటీఆర్ కు మరియు టిఆర్ఎస్ పార్టీ కీ తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. అలాగే ఆగస్టు 15 తారీకు లోపల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని గతంలో హరీష్ రావు సవాల్ చేసిన నేపథ్యంలో దమ్ముంటే వెంటనే రాజీనామా చేయాల్సిందిగా కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట చెప్పినట్టుగా మాట తప్పకుండా హామీ నెరవేర్చడం జరిగింది. 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీ అలాగే 2009లో దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ 2024లో తెలంగాణలో 2 లక్షల రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో రుణమాఫీ చేసినటువంటి పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాటిస్తే చేసి తీరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ బండి మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గొడిశాల పరమేష్, భోగం సాయి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులు
## అందించిన మాజీ ఎంపీపీ మాజీ సర్పంచ్



**వేలేరు ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** వేలేరు మండల కేంద్రంలోని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో గుండ్లసాగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి 60 వేల రూపాయల చెక్కును మాజీ ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి అందించారు. మల్లికుదుర్ల గ్రామానికి చెందిన రాచకొండ నరసయ్య 44,000 సీఎంఆర్ చెక్కును మాజీ సర్పంచ్ రాజ్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొజ్జా రవీందర్ యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టర్ పేట భాస్కర్ ను సన్మానించిన కోరుట్ల మాదిగ సంఘం



**కోరుట్ల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** డెబ్బై ఎనిమిదవ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ మధ్యనే డాక్టరేట్ అవార్డు, జాతీయ సేవారత్న అవార్డు పొందిన తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, మరియు నీటిపారుదల శాఖ ఎఇఇగా సెలెక్ట్ అయిన బొమ్మేన శ్రీమాన్, ఐటి సాఫ్ట్వేర్ గోవింద్, కానిస్టేబుల్ చిట్యాల సాయి కుమార్, మున్సిపల్, న్యాయవాద వృత్తుల్లోని మాదిగలతో పాటు ప్రజాప్రతినిధులను కోరుట్ల అంబేద్కర్ మాదిగ యువజన సంఘం అధ్యక్షులు శనిగరపు రాజేష్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. మాదిగ యువజన సంఘం జెండా పండుగలో వివిధ రంగాల్లో శ్రేష్టులైన మాదిగలను గుర్తించి కులసంఘం కమిటీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను స్వాగతిస్తున్నట్లు అసువులు బాసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ వివిధ రంగాల్లో ఎదిగిన మాదిగలు జాతి గౌరవాన్ని దశదిశలా విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీ నారాయణ, సంఘ అధ్యక్షులు శనిగరపు రాజేష్, ఉపాధ్యక్షులు ఎస్. మహేష్, ప్రధాన కార్యదర్శి మోర్తాడ్ రాజశేఖర్, కోశాధికారి చిట్యాల ప్రభాకర్, నాయకులు చిట్యాల భూమయ్య, లక్ష్మణ్, లచ్చయ్య, శ్రీనివాస్, శివ, ప్రేమ్ కుమార్, మారంపల్లి నర్సయ్య, బొమ్మేన రమేష్, బోల్లే జానీ, రాజయ్య, బలవంతుల నర్సయ్య, బెక్కెం అశోక్, రాంబాబు, రాందాస్, దినేష్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతం





**జగిత్యాల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** శ్రీ అభయాంజనేయ దేవాలయము వారి శ్రావణ మాసం ఉత్సవాలలో భాగంగా శ్రావణ 2వ శుక్ర వారము వరలక్ష్మీ వ్రతాలు, ప్రముఖ వేధ పండితులు, శ్రీమాన్ నంబి నరసింహా చార్యులు, (చిన్న స్వామి) ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వరలక్ష్మీ వ్రతాల విశిష్టతను చిన్నస్వామి, తనదైన రీతిలో అద్భుతంగా వివరించారు.వ్రతాల అనంతరం, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , రోహిత్ శర్మ, ఆలయ అధ్యక్షులు బట్టు సుధాకర్, బోనగిరి శ్రీనివాస్, నూనె రాధా కృష్ణ, రావికంటి రాములు, ఎర్ర రంజిత్ కుమార్, అనంతుల ప్రేమ్, కొత్తపెల్లి నాగభూషణం గుడి కందుల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వరలక్ష్మీ పూజలు





**ధర్మపురి, ఆగస్ట్ 16 (ప్రజామంటలు) :** దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవ నారసింహ క్షేత్రాలలో నొకటిగా, సర్వ దేవతామయమై, వివిధ దేవాలయాల సముదా యంతో విరాజిల్లుతున్న ధర్మపురి క్షేత్రంలో గోదావరి నది తీరాన వెలసిన ఆదిశక్తి, జగన్మాత, త్రిగుణాత్మక స్వరూపిణియైన శ్రీమహాలక్ష్మి దేవి ఆలయంలో వర లక్ష్మి శుక్రవారం సందర్భంగా ఉత్సవ వేడుకలు వైభ వోపేతంగా, కన్నుల పండువగా జరిగాయి. గోదావరి స్నానాలు సనాతన సాంప్రదాయాల వారసత్వ నేపథ్యం కలిగిన ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల నేపథ్యంలో, వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా అత్యధిక సంఖ్యాకులు భక్తులు, యాత్రికులు గోదావరి స్నానాలకై తండోప తండాలుగా తరలి వచ్చారు.వైభవంగా మహా క్షీరాభిషేకం దక్షిణ కాశిగా, హరిహర క్షేత్రంగా, నవనార సింహ క్షేత్రాలలో ఉత్కృష్టమైనది వాసికెక్కి, సనా తన సంప్రదాయాల వారసత్వ నేపథ్యం కలిగిన ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురిలో నిర్వహిస్తున్న శ్రావణ మాసోత్సవాల సందర్భంగా, శుక్రవారం నేపథ్యంలో, దేవస్థానం లో వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలొనరించారు. శ్రీ వెంకటేశ్వర సమయంలో మహా క్షీరాభిషేకం, మహాలక్ష్మి హోమం తదితర సాంప్రదాయక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రధానంగా నది తీరాన గల శ్రీసంతోషిమాత ఆలయంలో, మహాలక్ష్మి మందిరంలో మహిళలు అధిక సంఖ్యలో ప్రత్యేక అమ్మవారల పూజాదులలో పాల్గొన్నారు. వాసవీ మాతకు శ్రీసూక్త ప్రత్యేక పూజాదులను నిర్వహించారు.

# ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసిన
## రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు



**జగిత్యాల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** జిల్లా రియల్ ఎస్టేట్ అండ్ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ ని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలవగా నూతన కార్యవర్గానికి శుభా కాంక్షలు తెలిపి అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జమాల్, ఉపాధ్యక్షులు జంగా తిరుపతి, క్యాషియర్ పూసల శేఖర్, సహాయ కార్యదర్శి సత్యం, డైరెక్టర్స్ అబ్దుల్ సలాం, మాజీ సర్పంచ్ దుమాల తిరుపతి, వెంకట స్వామి, మారంపల్లి నారాయణ, షాకీర్, ఆమెర్, శ్రీధర్ రెడ్డి, శివ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# విజ్ డమ్, విద్యా భారతి విద్యాసంస్థలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కొడిమ్యాల ఆగస్టు 16 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని విజ్ డమ్, విద్యా భారతి విద్యాసంస్థలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకావిష్కరణ పాఠశాల ప్రిన్సిపల్ ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలకు పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో పీజీ విద్యార్థిని నికిత ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య.

అమ్మమ్మ తన వద్దకు రావట్లేదని బెంగతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపిన తండ్రి మార్పాటి మహేందర్ రెడ్డి.

# వల్బాపూర్ పశుపతినాథ్ దేవాలయంలో వరలక్ష్మివ్రతం

**ఎల్కతుర్తి ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామంలో శ్రీ పశు పతినాథ్ స్వామి ఆలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సరం ధక్షణాయనం వర్షఋతువు శ్రావణ శుక్రవారము పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గణపతి పూజ శ్రీ పశుపతినాథ్ స్వామి వారికి పంచామృత సహిత రుద్రాభిషేకాలు శ్రీ గౌరీ అమ్మవారికి దుర్గాసూక్త విధనేనా పంచామృత సహిత అభిషేకాలు అలాగే శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మి వ్రతము స్త్రీలకు ముత్తయ్యద వ్రతాలు కాబట్టి అందరూ ఈ వ్రతాన్ని ఆచరించుకోవాలని ఈ వరలక్ష్మి వ్రతం శ్రేష్టమైనదని చెప్పడం జరిగింది. తదనంతరం తీర్థప్రసాద వితరణ చేసామని ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనారుషి విజయ శ్రీ, సంపత్ అనితా, కుమార్ స్వర్ణలత, రాజేశ్వర రావు సరోజన, కిషోర్ పద్మ, బాబూ స్వరూప, నవీన్ మౌనిక, అంజలి, లయ శ్రీ, వర్ష వర్ధిని, శ్రీ నిధి, స్వామి రేణుక, స్వామి రావ్, భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క నిత్య విద్యార్థి



హైదరాబాద్ (ప్రజా మంటలు): శాఖ సమీక్షలు, జిల్లా పర్యటనలు, అధికార కార్యక్రమాలు, సమావేశాలు, సభలు, అభివృద్ధి పనుల పరిశీలన, ప్రజా సేవ, సందర్శకుల సమస్యల పరిష్కారం, పార్టీ ప్రోగ్రాముల్లో నిత్యం బిజీగా ఉండే మంత్రి సీతక్క నిత్య విద్యార్థిగా నిలుస్తున్నారు.సారం లేని భూమి చదువు లేని జీవితం ఒక్కటే అని బలంగా నమ్మే సీతక్క..అధ్యయనం పోరాటం అనే సూత్రాన్ని అనుసరిస్తున్నారు. అధికార బాధ్యతలు నిర్వర్తిస్తూనే చదువుకు ప్రాధాన్యతనిస్తున్నారు. ప్రజా సేవలోనే ఉంటూ ఎల్ఎల్బి, రాజనీతి శాస్త్రంలో పీహెచ్డీ పూర్తి చేసిన సీతక్క తాజాగా నేటి నుంచి ప్రారంభమవుతున్న ఎల్.ఎల్.ఎమ్ రెండో సంవత్సర పరీక్షలకు హాజరవుతున్నారు. తన అధికార నివాసమైన ప్రజాభవన్లో ఎల్.ఎల్.ఎం పుస్తకాలను చదువుతున్నారు. అడవి నుంచి అధికారం వరకు ఆదివాసీ పల్లెల నుంచి పీహెచ్‌డీ వరకు ఆమె ప్రస్తానంలో ఎన్నో మలుపులు, మరెన్నో కష్టాలు. ప్రజల కోసం ప్రజల పక్షాన అడవి బాట పట్టిన ఒకప్పటి సీతక్క ఇప్పుడు ఆ అడవి బిడ్డల ఆశలకు, వారి అభివృద్ధికి వారధి. ఆమెది చిన్నపటి నుంచి తమ ఉద్యమ ప్రభావిత ప్రాంతం. ఛత్తీస్‌గఢ్ నుంచి తెలంగాణకు వచ్చిన గుత్తికోయలు ఎదుర్కొంటున్న సమస్యలపై పీహెచ్‌డీ చేశారు.

# సఖి కేంద్రం సంయుక్త నిర్వహణ కోసం అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోవాలి

జనగామ ఆగస్ట్ 16 (ప్రజామంటలు): జనగామ జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా సఖి కేంద్రం సంయుక్త నిర్వహణ కోసం అర్హత కలిగిన స్వచ్ఛంద సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని జయంతి ఒక ప్రకటనలో తెలిపారు.జనగామ జిల్లాలో మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖతో పాటు సఖి కేంద్రంలో పనిచేయడానికి దరఖాస్తులను అందించాలన్నారు.అందుకు అవసరమగు పూర్తి సమాచారం కోసం. వెబ్సైట్ https://jan-gaon.telangana.gov.in పరిశీలించి సంబంధిత డాక్యుమెంట్లతో దరఖాస్తును జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, మహిళా, శిశు, వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ, గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 6, సంయుక్త కలెక్టర్ కార్యాలయం, జనగామ జిల్లా, పిన్ కోడ్: 506167 వద్ద దరఖాస్తులు అందుచేయాలని దరఖాస్తుల స్వీకరణ గడువు తేదీ: 23.8.24 న సాయంత్రం 05.00 గం. వరకు అంద చేయాలన్నారు. పోస్టల్ లేదా ఏదేని జాప్యం,ఆలస్యం కాబడిన దరఖాస్తులను పరిశీలించ బడవన్నారు.ఈ నోటిఫికేషన్ పూర్తిగా రద్దు చేయడానికి, మార్పులు చేయడానికి జిల్లా కలెక్టర్, చైర్మెన్ జనగామ జిల్లా గారికి పూర్తి అధికారాలు ఉన్నాయన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ జనగామ ద్వారా ఇదివరకు సఖి ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ కొరకు ఇవ్వబడిన నోటిఫికేషన్ రద్దు చేయడం జరిగిందని, గతంలో నోటిఫికేషన్ ప్రకారం ఏజెన్సీ కొరకు దరఖాస్తు చేసుకున్న ఎన్జీవోలు ప్రస్తుతం నోటిఫికేషన్ ప్రకారం మరలా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఫోన్ నెంబర్: 6303809964 / 9948138279 ద్వారా సంప్రదించవచ్చునన్నారు.మహిళా, శిశు, వికలాంగులు, వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం జనగామ జిల్లా కు ఈ మెయిల్ అడ్రస్ dwoja-gaon@gmail.com దరఖాస్తులు పంపాలన్నారు.

# చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ

- ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్
- పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు
- స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటు



హైదరాబాద్ (ప్రజా మంటలు):ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు చైర్మన్‌గా, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో–చైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం.ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ ఛైర్మన్‌తో చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్–విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి.. 2047 నాటికి ఏపీని నంబర్ వన్ ప్లేస్‌లో నిలపడమే లక్ష్యంగా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ 2047 ఆర్థికాభివృద్ధి కోసం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.. చంద్రశేఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో–ఛైర్‌గా ఉంటారని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను అన్నారు.. ఎయిర్ ఇండియా, విస్తారాతో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచే అంశంపై చంద్రశేఖరన్ తో చర్చించాం. వివిధ రంగాలలో అనేక ఇతర కంపెనీల భాగస్వామ్యం కల్పించే అంశం పైనా చర్చించామని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

# కేరళలోని వయనాడ్ విపత్తు బాధితుల కోసం రూ.10 కోట్లు ఇచ్చిన ఏపీ సర్కార్



హైదరాబాద్ (ప్రజా మంటలు): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కేరళలోని వయనాడ్ బాధితుల కోసం 10 కోట్ల రూపాయల విరాళాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ.10 కోట్లను కేరళ ప్రభుత్వానికి ఇవాళ (శుక్రవారం) అందజేసింది. వయనాడ్‌లో జులై 30వ తేదీన కొండ చరియలు విరిగిపడిన ఘటనలో దాదాపు 310 మందికి పైగా మరణించగా వేల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. వారిని ఆదుకునేందుకుగాను ఆయా రాష్ట్రాలు స్పందించి తమకు తోచిన సహాయాన్ని అందజేస్తున్నాయి. ఇందుల్లో భాగంగా ఏపీలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం రూ. 10 కోట్ల విరాళాన్ని అందించింది.ఇక, వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు సైతం వయనాడ్ బాధితులకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. ఇప్పటికే తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ప్రభాస్ రెండు కోట్లు, మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్ కోటి రూపాయలు, అల్లు అర్జున్ రూ. 25 లక్షలు, రష్మిక మందన్నా రూ.10 లక్షలు, నిర్మాత నాగ వంశీ రూ. 5 లక్షలతో పాటు ఇతర సెలబ్రిటీలు కేరళ రాష్ట్ర సీఎం రిలీఫ్ ఫండ్ కు పెద్ద ఎత్తున విరాళాలు అందించారు. అలనాటి హీరోయిన్లు మీనా, కుష్బూ సుందర్, సుహాసినితో పాటు ఇతర సినీ తారలు నేరుగా వెళ్లి కోటి రూపాయల చెక్కును కేరళ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ కి అందజేశారు.

# రూ.40 వేల కోట్ల రుణాలు ఉన్నాయని చెప్పి మాఫీ చేసిందెంత.?



హైదరాబాద్ (ప్రజా మంటలు): రుణమాఫీ అంతా బోగస్ అని తేలిపోయిందని, స్వతంత్ర భారతదేశంలో నే ఇది అతి పెద్ద మోసమన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఒకే సంతకంతో రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అన్నారని, రైతులను రేవంత్ రెడ్డి అడ్డంగా మోసం చేశారన్నారు. ఎన్నికల ముందు ప్రతి రైతు కు రుణమాఫీ చేస్తాము అన్నారని, రేషన్ కార్డు కావాలని చెప్పలేదన్నారు కేటీఆర్. వెంటనే వెళ్లి రెండు లక్షలు తెచ్చుకోండి అన్నారని, నలభై వేల కోట్లు అన్నారు కానీ చాలా కటింగ్ లు పెట్టారన్నారు. సీఎం అంటే కటింగ్ మాస్టర్ అని నిరూపించారని, ఎన్నికల ముందు చెప్పని కొర్రీలు ఇప్పుడు పెడుతున్నారన్నారు. పంద్రాగస్టు వరకు రుణమాఫీ అన్నారు కదా అని మేము కూడా వెయిట్ చేశామని, కానీ ఇప్పుడు అంతా మోసం అని అర్థం అయ్యిందని ఆయన మండిపడ్డారు. రుణమాఫీ నలభై శాతం మాత్రమే అయిందని, నిన్నటి వరకు 17 934 కోట్ల రూపాయలు మాత్రమే రుణమాఫీ చేశారని ఆయన వ్యాఖ్యానించారు. ప్రభుత్వం మొదటి దఫా లో 35 లక్షల మందికి 17 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని, మేము ఉన్నప్పుడు రుణమాఫీ చేశాము, రైతు బంధు ఇచ్చామన్నారు కేటీఆర్. అంతేకాకుండా..' కానీ ఇప్పుడు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇంకా ఇవ్వలేదు. రైతుల ను నమ్మించి తడి గుడ్డ తో గొంతు కోశారు. చారనా కోడి కి బారానా మసాలా అనే విధంగా ప్రభుత్వ తీరు ఉంది. కొండల్ రెడ్డి పర్యటన విజయవంతం అయింది.. రేవంత్ రెడ్డి పర్యటన ఫెయిల్ అయింది అని.. ఆయన ఫ్రస్టేషన్ లో ఉన్నారు. బక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణ లో ఉంది అని సీఎం అంటున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో అయినా.. ఏ ఊరిలో అయినా పూర్తిగా రుణమాఫీ అయింది అని నిరూపిస్తే నేను రాజీనామా చేస్తాను. సీఎం కు దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించండి. ఏ ఊరిలో అయినా 100 శాతం రుణమాఫీ అయింది అని నిరూపిస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటాను. మళ్లీ మీడియా ముందుకు కూడా రాను. పంద్రాగస్టు లోపల రుణమాఫీ చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తాను అన్నారు. పూర్తిగా రుణమాఫీ చేయకుండానే హరీష్ రావు ను విమర్శిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి మానసిక పరిస్థితి పై నాకు అనుమానం ఉంది. పాలన చెత్తగా ఉంది అని ప్రజలు చెబుతున్నారు.రేవంత్ రెడ్డి 19 వ సారి ఢిల్లీ కి వెళ్ళాడు. కేసీఆర్ పదేళ్ల లో కూడా 19 సార్లు ఢిల్లీ కి పోలేదు. ఈయన 8 నెలల్లో 19 సార్లు ఢిల్లీ వెళ్ళాడు. రేపటి నుంచి కార్యాచరణ ప్రకటిస్తాం.. ఊరు ఊరు తిరుగుతాం. నిన్న నేను మాట్లాడిన మాటలకు మహిళల కు క్షమాపణ చెప్పాను. సెప్టెంబర్ లో మేము వేరే రాష్ట్రాలకు పోతాము. అక్కడ ఉన్న పార్టీల పరిస్థితులు అధ్యయనం చేస్తాము. ఆ తర్వాత కొత్త కమిటీ లు వేస్తాము. టీడీపీ,నుంచి కూడా కావాలంటే నేర్చుకుంటాం. టీడీపీ 40 ఏళు ్లగా, వైసీపీ 15 ఏళ్లుగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కు వెళ్ళము. మాకు రాజీనామాలు కొత్తకాదు.. రేవంత్ రెడ్డి కి మాట తప్పడం కొత్త కాదు. తెలంగాణ లో ఎన్నికలు రాబోతున్నాయి.. మేము సిద్ధంగా ఉన్నాము' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ..




హైదరాబాద్ (ప్రజా మంటలు): రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆడిటింగ్ నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. శానిటేషన్, ఆస్పత్రుల నిర్వహణ, ఎక్విప్మెంట్, డయాలసిస్ కేంద్రాలు లాంటి వాటిపై ఆడిటింగ్ చేపడతామన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన వైద్యారోగ్య శాఖలోని నాడు–నేడు పనుల పైనా ఆడిటింగ్ చేయబోతున్నాం.. ప్రభుత్వ సర్వజన ఆస్పత్రుల మెరుగైన పని తీరు కోసం 30 అంశాల కార్యాచరణ చేపడుతున్నాం.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సానుకూల వాతావరణం కల్పించేందుకు చర్యలు చేపడతామని చెప్పుకొచ్చారు. సరైన నిర్వహణ, పారిశుధ్యం, అవాంతరాలు లేని ఓపీ సేవలు, హాజరుపై దృష్టి పెట్టాలి అని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు.ఇక, వైద్యులు, రోగ నిర్ధారణ పరికరాలు, యంత్రాల పని తీరును పర్యవేక్షిస్తామని సత్యకుమార్ యాదవ్ చెప్పారు. అన్ని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రులలో అందుబాటులో సూపర్ స్పెషాలిటీ సేవలు అందించాలి అని ఆదేశాలు జారీ చేశారు. అన్ని ఆసుపత్రుల్లో అధునాతన శస్త్ర చికిత్సలు, అవయవ మార్పిడి చికిత్సలు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.. మెరుగైన ఆరోగ్య సేవలను అందించేందుకు స్వల్ప, మధ్య , దీర్ఘకాలిక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్య మంత్రిత్వ శాఖ పాత 11 అనుబంధ బోధన ఆస్పత్రులతో పాటు కొత్త వాటితో సహా అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల నిర్వహణ, ఆరోగ్య సంరక్షణ సేవల నాణ్యత మరియు పని తీరులో మార్పు కోసం ప్రభుత్వం సమగ్ర కార్యాచరణను రూపొందించింది అని ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.

# ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ ప్రమాణం..



హైదరాబాద్ (ప్రజా మంటలు): గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా అలీఖాన్, కోదండరామ్ నేడు ప్రమాణస్వీకారం చేశారు. మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణం చేయించారు.గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా అలీఖాన్, కోదండరాం బాధ్యతలు స్వీకరించారు. వీరి ప్రమాణ స్వీకారానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ హాజరయ్యారు.గవర్నర్ కోటా కింద కొత్తగా శాసనమండలి సభ్యులుగా నియమితులైన ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో యథాతథ స్థితిగా (స్టేటస్కో) కొనసాగించాలని ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని హైకోర్టు ధర్మాసనం తాత్కాలిక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ పేర్లను సిఫార్సు చేస్తూ అప్పటి ప్రభుత్వం గవర్నర్‌కు ప్రతిపాదనలు పంపింది. అయితే 2023 సెప్టెంబర్ 19న అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వాటిని తిరస్కరించారు. అప్పటి గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ శ్రవణ్, సత్యనారాయణ హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు వేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 171(5) ప్రకారం తనకున్న విస్తృత అధికారాల పరంగా ప్రభుత్వ ప్రతిపాదనలను తిరస్కరిస్తున్నట్లు గవర్నర్ చేసిన ప్రకటనను వారు సవాలు చేశారు. దీంతో ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడటంతో నేటి ముహూర్తం ఖరారైంది. ఇవాళ ఉదయం 10.30 గంటలకు మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీలుగా అలీఖాన్, కోదండరామ్ ప్రమాణస్వీకారం చేశారు.

### కోదండరామ్

ఓయూలో సుదీర్ఘకాలం ప్రొఫెసర్‌గా పనిచేసిన కోదండరాం.. దివంగత ప్రొఫెసర్ జయశంకర్, ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ సహా పలువురు ప్రముఖ తెలంగాణ వాదులతో కలిసి పనిచేశారు. ఉద్యమ సమయంలో రాజకీయ జేఏసీ చైర్మన్‌గా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని పార్టీలను ఏకం చేయడంలో చురుగ్గా పనిచేశారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ప్రస్తుత బీఆర్ ఎస్ విధానాలతో విభేదించారు. ప్రజాస్వామిక తెలంగాణ పేరుతో 2018 మార్చి 31న తెలంగాణ జన సమితి ఆవిర్భవించింది. ఆ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీజేఎస్ కాంగ్రెస్ తో కలిసి పని చేసింది. అదే క్రమంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్నారు. దీనికి తోడు ఉద్యమ నేపథ్యం, ప్రొఫెసర్ గా చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది.

### అమీర్ అలీ ఖాన్

జర్నలిజంలో విశేష సేవలందించిన అమీర్ అలీ ఖాన్ (సియాసత్ ఉర్దూ దినపత్రిక రెసిడెంట్ ఎడిటర్ జాహెద్ అలీ ఖాన్ కుమారుడు) ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి %దీజూ% మరియు సుల్తాన్–ఉల్–ఉలూమ్ కాలేజ్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ నుండి %వీదీూ% చేసారు. ప్రస్తుతం సియాసత్‌లో న్యూస్ ఎడిటర్‌గా ఉన్నారు. వివిధ అంతర్జాతీయ ఈవెంట్‌లను కవర్ చేయడానికి విదేశీ పర్యటనలలో ప్రధానమంత్రి మరియు అధ్యక్షులతో కలిసి ఉన్నారు. మైనారిటీలలో విద్య మరియు నైపుణ్యాలను మెరుగుపరచడానికి, నిరుద్యోగుల కోసం కోచింగ్ సెంటర్లను స్థాపించి ఉచిత శిక్షణను అందించారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సియాసత్ ఇప్పుడు ఖతార్‌కు విస్తరించింది. అక్టోబరు 18, 1973న హైదరాబాద్‌లో జన్మించిన అమీర్ అలీఖాన్‌కు ఉర్దూ, ఇంగ్లీష్, హిందీ, అరబిక్, తెలుగు భాషలు తెలుసు. ప్రాథమిక విద్యాభ్యాసం హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో సాగింది.

## కోరుట్ల రామేశ్వర దేవాలయంలో వరలక్ష్మి వ్రతాలు



**కోరుట్ల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని భారతీయ సంఘం ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా రామేశ్వర దేవాలయంలో పాలెపు శామ్ సుందర్ శర్మ వైదిక నిర్వహణలో ముత్తైదువులచే సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తమ పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని, సుఖ సంతోషాలతో, మంచిగా ఉండాలని అమ్మవారిని మహిళలు భక్తిశ్రద్ధలతో కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, సలహాదారులు రంజిత్ కుమార్, హర్షవర్ధన్, ఆకాష్, వినయ్, మహిళలు, పిల్లలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధామంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి

### నివాళులు అర్పించిన భారత్ సురక్ష సమితి నాయకులు



**జగిత్యాల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ.... నాడు మాజీ ప్రధానమంత్రి దేశ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జన సంఘ్ నాయకుడిగా, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మూడు సార్లు ప్రధానమంత్రిగా సేవలందించిన మాజీ ప్రధాని, ఋషితుల్య స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాథం, నారేందుల శ్రీనివాస్, ఎండీ శమియుద్ధిన, సిరిపురం గంగారాం, గదసు భూమయ్య, కొత్తకొండ బాలయ్య, సంపత్ రావు, ఒడ్డపెలి మురళి, అమునగంటి రాజన్న, శిల గంగారాం, అంజన్న తదితులున్నారు.

## 14 వ రోజుకు చేరిన జగిత్యాల జర్నలిస్టుల నిరసన దీక్షలు.



**జగిత్యాల ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** ఇళ్ల స్థలాల సాధన కోసం జగిత్యాల జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్ష 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలు సంఘాల నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. జర్నలిస్టుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం వెంటనే తీర్చాలని కోరారు. సమస్య పరిష్కారమయ్యే వరకు తాము మద్దతు ఇస్తామని ప్రకటించారు. జగిత్యాల రియల్ ఎస్టేట్, బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు దీక్ష చేపట్టిన జర్నలిస్టులకు తమ సంఘీభావం తెలుపుతూ 14వ రోజు దీక్షలను నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్లస్థలాలు మంజూరు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రజా సేవ కోసమే పనిచేస్తున్న జర్నలిస్టుల న్యాయమైన కోరికను తీర్చే విధంగా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు జమాల్, తిరుపతి, శేఖర్,శివ అబ్దుల్ సలాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్




**జనగామ ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అవుతున్న ఎన్నికలలో ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని జనగామ జిల్లా సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్ ఆయన కోరారు. జనగామ జిల్లా బచన్నపేట మండల కేంద్రంలో జరిగిన మండల సమావేశానికి బికెఎంయు మండల కార్యదర్శి దండుగుల ఐలయ్య అధ్యక్షత వహించారు. అనంతరం మంగళంపల్లి జనార్దన్ మాట్లాడుతూ.... అర్హులైన వారికి రేషన్ కార్డులు పించన్లు యిండ్లు లేని వారికి యిండ్లు నిర్మాణం మహిళలకు 25వందల రూపాయలు వ్యవసాయ కార్మికులకు 12వేల రూపాయలు రైతులకు యిచ్చే విధంగా భూమి లేని చేనేత కార్మికుల కు 20లక్షల రూపాయలు యివ్వాలని ప్రభుత్వం ఆలోచన చేయాలని ఆయన కోరారు. రాబోవు కాలంలో సీపీఐ ఆధ్వర్యంలో గడప గడపకు గ్రామాల్లో ఆందోళన అవగాహన ప్రజలను కలుస్తామని ఈనెల 30న ఎం.ఆర్.ఓ ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బంటు పాండు, వెంకట్ రెడ్డి, సుద్దాల యాదగిరి, బాల్ రాజు పాల్గొన్నారు.

## మహిళలను అగౌరవపరుస్తే ఊరుకోం కేటీఆర్ పై ధ్వజమెత్తిన కుమురంభీం

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు



**రెబ్బెన ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** ఆసిఫాబాద్ నియోజక వర్గం రెబ్బెన మండల కేంద్రం బస్టాండ్ వద్ద కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం కాంగ్రెస్ శ్రేణులు చేశారు. కుమురంభీం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఇచ్చినమాట ప్రకారము ఉచిత బస్ ప్రయాణం అమలు చెస్తే మింగుడు పడని కేటీఆర్ బాధ్యత గల పదవిలో కొనసాగుతు ఇలా మహిళలను కించపరిచే విధంగా మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు. మండల అధ్యక్షుడు రమేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ దేవాజీ, మాజీ జడ్పీటిసి వేముర్ల సంతోష్,సీనియర్ నేత గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు,మోడెం సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ చెన్న సోమశేఖర్,మహిళ జిల్లా అధ్యక్షురాలు రాజేంద్ర కుమారి,టౌన్ అధ్యక్షుడు వనమాల మురళి, దుర్గం రవీందర్, మోడెం చిరంజీవి గౌడ్, లావుడ్య పల్లాస్, కేసరి కిషన్ గౌడ్, ప్రకాష్ రావు, బాలు నాయక్, పుదరీ హరీష్, దుర్గం మహేష్, డొ%శీ%గ్రి తిరుపతి, ప్రకాశ్ మేస్త్రీ, సుబ్బారావు, సదానందం, రత్నం ఆనంద్, దుర్గం అన్నాజీ, నగరం భీంరావు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు తీసుకున్న గ్రామపంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి



**వేలేరు ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ దర్మాదాయ శాఖమంత్రి కొండ సురేఖ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఎంప్లాయ్ అవార్డు పీచర కార్యదర్శి రాజిరెడ్డి మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. సందర్భంగా కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ....గ్రామ కార్యదర్శిగా పనిచేస్తున్న నాకు సహకరించిన గ్రామ సిబ్బందికి, గ్రామ ప్రజలకు, ఎంపీడీవో ఎంపీవో ల అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## రుణమాఫీలో ఉన్న సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నాం



**జనగామ ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** రుణమాఫీలో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నామని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని వ్యవసాయ శాఖ, బ్యాంక్, సహకార సంఘాల అధికారులకు జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పలు సూచనలు జారీ చేస్తూ రుణమాఫీ అయిన రైతులకు వివిధ సాంకేతిక కారణాల వలన వారి అకౌంట్ల లో డబ్బులు జమ కాకపోవడంతో వాటిలో గల ముఖ్యమైన కారణాలు పరిశీలించాలన్నారు. బ్యాంకు అకౌంట్ లకు, సరియైన ఆధార్ కార్డు లింక్ కాకపోవడం, కుటుంబ నిర్ధారణ జరగవలసి ఉండడం, పట్టాదారు పాసు పుస్తకం లేకపోవడం, ఆధార్ లో గల పేరుకు మరియు బ్యాంక్ అకౌంట్ లలో గల పేరుకు తేడా ఉండడం, తీసుకున్న ఋణం అసలు కన్నా వడ్డీ ఎక్కువ కలిగి ఉండడం మొదలగు కారణాలతో డబ్బులు జమ కాలేదన్నది తమ దృష్టికి వచ్చిందని సంబంధిత పూర్తి ఆధారాలతో ఆయా అధికారులను రైతులు కలవాలన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి మండల వ్యవసాయ అధికారుల ఆద్వర్యంలో సమస్య కలిగిన ప్రతి రైతుయొక్క ఆధార్ కార్డు పరిశీలన, బ్యాంక్ అకౌంట్ ల పరిశీలన, కుటుంబ సభ్యుల పరిశీలన, ఇతర సమస్యల పరిశీలన చేసి, వాటిని సరిచేసి పోర్టల్ లో నమోదు చేయడానికి ఆదేశాలు ఆదేశాలు ఇచ్చామని కలెక్టర్ తెలియజేశారు. వివిధ కారణాలతో డబ్బులు జమ కానీ రైతులు, నేరుగా సంబంధిత మండల వ్యవసాయ అధికారిని కలిసి, వారికి తగిన సరియైన పత్రాలను అందించి సమస్యలను పరిష్కరించు కోవలసినదిగా తెలియజేశారు.

## గాంధీలో ఓపీ సేవలను బహిష్కరించిన జూడాలు

### సంఘీబావం తెలిపిన టీజీజీడీఏ నేతలు




**సికింద్రాబాద్ ఆగస్ట్ 16 (ప్రజామంటలు):** కోల్ కతా లో ట్రైనీ డాక్టర్పై జరిగిన హత్యాచారం ఘటనను నిరసిస్తూ గాంధీ ఆసుపత్రిలో శుక్రవారం కూడా జూనియర్ డాక్టర్లు అవుట్ పేషంట్ (ఓపీ) విభాగంతో పాటు ఎలెక్టివ్ సర్జరీ డ్యూటీలను బహిష్కరించారు. గాంధీ మెయిన్ బిల్డింగ్ పోర్టికో వద్ద బైఠాయించిన జూనియర్ డాక్టర్లు "వి వాంట్ జస్టిస్, నిందితుడిని కఠినంగా శిక్షించాలి, బాధితురాలి ఫ్యామిలీని ఆదుకోవాలని డిమాండ్" చేస్తూ..నినాదాలు చేశారు. తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్ (టీజీజీడీఏ) గాంధీ యూనిట్ ప్రెసిడెంట్ డాక్టర్ భూపేందర్ సింగ్ రాథోడ్, జనరల్ సెక్రటరీ డా. అబ్బయ్య, ట్రెజరర్ డా. రవి, జనరల్ కౌన్సిల్ మెంబర్ డా. ఆవుల మురళీధర్ లు జూడాల ఆందోళన శిభిరాన్ని సందర్శించి, తమ సంఘీభావం తెలిపారు. డాక్టర్లపై దాడుల నివారణకు శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చట్టాన్ని రూపొందించి, అమలు చేయాలని టీజీజీడీఏ ప్రతినిధులు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## యువ డాక్టర్ అత్యాచార నిందితులను ఉరి తీయాలి మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ - ఇస్లామియా

### అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా



**మెట్ పల్లి ఆగస్టు 16 (ప్రజామంటలు):** కోల్ కొతా లో యువ డాక్టర్ ను అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులను ఉరి తీయాలని మెట్ పల్లి మర్కజి ఇంతే జామీ కమిటీ మిల్లత్ ౦ ఇస్లామియా అధ్యక్షుడు మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. కోల్ కతా లో ట్రైనీ డాక్టర్ పై కామందులు అత్యాచారం చేసి అత్యంత దారుణంగా హత్య చేయడం దారుణం అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజే ఇలాంటి సంఘటన జరగడం సిగ్గు చేటని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వదిలి నిందితులను ఉరి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com